నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
31 మార్చి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# గొట్టిపాటి ఆరంభం అదుర్స్



ఎన్నికల శంఖారావం పూరించిన ఎమ్మెల్యే రవికుమార్ - నిరుద్యోగులకు శరాఘాతంగా జగన్ పాలన
మోసపూరిత వాగ్దానాలతో ప్రజలకు కుచ్చుటోపీ - హామీలు నెరవేర్చినట్లు సొంత పత్రికలో డబ్బాలు
పసుపుమయంగా మారిన మక్కెనవారిపాలెం - జగన్‌రెడ్డిని ఇంటికి పంపేందుకు ప్రజల సిద్ధం





సంతమాగులూరు, మేజర్‌న్యూస్: కల్లబొల్లి మాటలతో మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన జగన్ రెడ్డి అన్ని హామీలు నెరవేర్చినట్లు సొంత పత్రికలో డబ్బాలు కొట్టుకుంటున్నారని ప్రజాకంటక పాలనకు చెల్లు చీటీ ఇచ్చేందుకు ప్రజలు 'సిద్ధం'గా ఉన్నారని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. మండలంలోని మక్కెనవారిపాలెం గ్రామంలో ఒడియరాజులకాలనీలో అంకమ్మ తల్లి దేవాలయం వద్ద కొబ్బరికాయలు కొట్టి నియోజకవర్గంలో 'ఎన్నికల శంఖారావం' ఆయన ప్రారంభించారు. 2004లో ఇదే దేవాలయం వద్ద నుండి మార్టూరు అసెంబ్లీ స్థానానికి శాసనసభ్యునిగా టికెట్ పొంది ఇక్కడి నుండే ఆయన తన ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. 2004, 2009, 2014, 2019, అయిదో సారి అంకమ్మ తల్లి దేవాలయం నుంచి సెంటిమెంటుగా తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాలలో 160 పై చిలుకు స్థానాలను టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులు గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నామని ధీమా వ్యక్తం చేశారు. గడచిన ఐదు సంవత్సరాలలో ఒక్క కొత్త కంపెనీ రాకపోగా టిడిపి ప్రభుత్వం తెచ్చిన పరిశ్రమలను రాష్ట్ర సరిహద్దులు దాటించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ రెడ్డికే చెందుతుందని విమర్శించారు. మూడు రాజధానులని చెప్పి మూడుముక్కల ఆటఆడి రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేశారని వైసీపీ ప్రభుత్వ చర్యలను ఆయన దుయ్యబట్టారు. గత ఎన్నికలకు ముందు సొంత బాబాయ్ వివేకానంద రెడ్డి హత్య జరుగుగా "నారాసుర చరిత్ర" అని సొంత పత్రికలో రాయించారని కేసును సిబిఐకి ఇవ్వాలని డిమాండ్ చేశారని వైసీపీ అధికారంలోకి వచ్చాక సిబిఐ విచారణ అవసరం లేదని సిబిఐ అధికారులపైనే దొంగ కేసులు పెట్టిన ఘనత జగన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రం అభివృద్ధిలో 20 సంవత్సరాలు వెనుక్కుపోయిందని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలన్న టిడిపి ప్రభుత్వానికి చెందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు బాపట్ల పార్లమెంట్ టిడిపి మహిళ కార్య నిర్వాహక కార్యదర్శి నాగు బోతు సుజాత టిడిపి రాష్ట్ర కార్యదర్శి ధూపాటి ఏసోబు మండల టిడిపి అధ్యక్షుడు గాడిపత్రి వెంకటరావు మండల టిడిపి మహిళ అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ మక్కెన జగదీష్ ఏలూరు శ్రీనివాసరావు గొట్టిపాటి చౌదరి బాబు మోతాదు భాష కంచేటి మురళి టిడిపి సీనియర్ నాయకులు చేవూరి వాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజాగళం' పిలుస్తోంది.. బాపట్లకు తరలిరా: వేగేశన

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం పెదనందిపాడు ఫ్లైఓవర్, డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నేడు జరగనున్న టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రజాగళం సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రానున్నారని బాపట్ల టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. కావున తెదేపా, జనసేన, బీజేపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.





# ప్రజాసేవకే 'గొట్టిపాటి' కుటుంబం అంకితం

అసెంబ్లీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిని ఆశీర్వదించండి

టిడిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

టిడిపి అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి

అక్క మెసేజ్‌తో వేలాదిగా కార్యకర్తలు రాక శుభపరిణామం

పరిచయ వేదికలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ లక్ష్మీ భర్త కడియాల లలిత్‌సాగర్

దర్శి గెలుపును చంద్రన్నకు కానుకగా ఇద్దాం: మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు

దర్శి, మేజర్‌న్యూస్ : నేల ఈనిందా నింగి పొంగిదా అనే విధముగా కార్యకర్తలు హాజరు అవ్వటం శుభ పరిణామం అని దర్శి టిడిపి అభ్యర్థి డాక్టరు గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అన్నారు. దర్శిలోని కురిచేడు రోడ్డులోని పి.టి.ఎస్ కన్వన్షన్‌లో శనివారం టిడిపి కార్యకర్తలు, నాయకులుతో పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ లలిత్ సాగర్ మాట్లాడుతూ వైకాపా అరాచక పాలనను బంగాళా ఖతంలో ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అదే ఒరవడిని 43 రోజులు పాటు కొంసాగించి ఒంగోలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని, దర్శి టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. గొట్టిపాటి కుటుంబం గత 50 సంవత్సరాలు నుండి ప్రజా సేవకే అంకింత అయ్యారని, స్వర్గీయ మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంత రావు, గొట్టిపాటి నరసయ్య, అద్దంకి ఎమెల్యే రవికుమార్ ఆదరించినట్లు లక్ష్మిని కూడా ఆదరించాలని కోరారు. తమ కుటుంబం కూడ 40 సంవత్సరాలు గా ప్రజా సేవకు అంకింత అయినట్లు తెలిపారు. నాయకులు ఉన్నా

మిగతా 3లో




## గద్దలగుంటలో వైసిపి ఖాళీ

# జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు

ఎన్నికలు సజావుగా జరిగేలా మందస్తు చర్యలు: కలెక్టర్ దినేష్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు పటిష్ట చర్యలు చేపట్టామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్‌కుమార్ చెప్పారు. జిల్లాలోని ఓటర్లు, వారి కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ విధుల కోసం సిబ్బంది కేటాయింపు, శిక్షణ, ప్రత్యేక బృందాల ఏర్పాటు, ఓటర్లను ప్రలోభ పెట్టేలా తరలిస్తున్నట్లుగా గుర్తించిన డబ్బు, వస్తువుల స్వాధీనం, తదితర విషయాలలో జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను శనివారం కలెక్టరేట్లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరించారు. జిల్లాలో ఈనెల 28వ తేదీ నాటికి మొత్తం 18,14,371 మంది ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. అదే విధంగా

మిగతా 3లో

# గేట్ 2024 లో ద్వితియ ర్యాంక్ విద్యార్థికి ఘనసన్మానం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గేట్ 2024 లో ఈ.సి.ఈ విభాగము నందు జాతీయ స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించిన ఘంటసాల రవితేజను బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ నందు 30/03/2024 తేదీన ఘనంగా సన్మానించడం తో పాటు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ కార్యవర్గ సభ్యులు జి రవి తేజ ను %=౦%.50, 116/- నగదు పురస్కారము తో సత్కరించారు. ఈ కార్యక్రమములో బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రవితేజ తమ కళాశాలలో బి.టెక్. ఈ.సి.ఈ విభాగం లో పూర్తి చేసినందుకు ఎంతో సంతోషిస్తున్నామని అన్నారు. తమ కళాశాలలో విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలతో పాటు గేట్, జి .ఆర్ .ఈ, టొఫెల్ కు కూడా సన్నధం కావడానికి కావాల్సిన సౌకర్యాలు కల్పించామని సెక్రటరీ మానం నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ దొప్పలపూడి రామ మోహనరావు, గెల్లి దిలీప్ కుమార్,జాయింట్ సెక్రటరీ కొమ్మినేని హరి పద్మ ప్రసాద్, కోశాధికారి తాళ్లూరి రామకృష్ణ మాట్లాడుతూ గడిచిన కొద్దీ సంవత్సరాలుగా బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ సాధించిన విజయాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమములో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ గవర్నింగ్ బాడీ సభ్యులు కూడా పాల్గొని విద్యార్థితో పాటు అతని తల్లిదండ్రులను కూడా సన్మానించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డా.నజీర్ షేక్ మాట్లాడుతూ 1996 నందు బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థి గేట్ పరీక్ష నందు జాతీయ స్థాయిలో సివిల్ విభాగం నందు మొదటి ర్యాంక్ తెచ్చుకోగా తర్వాతకాలంలో కూడా చాలా మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ తనకు ఇంజనీరింగ్ విద్య నందు ఎంతో తోడ్పాటునందించి, నూతన సాంకేతికత పరిజ్ఞానమును నందు విశిష్ట అవగాహన కల్పించి ప్రాంగణ ఎంపికల ద్వారా విప్రో సంస్థ నందు ఉద్యోగం రావడానికి కారణమైన బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీకి జీవితాంతం కృతజ్ఞుడునై ఉంటానని చెప్పారు.ఈ కార్యక్రమములో ఈ.సి.ఈ విభాగాధిపతి ఆచార్య డా. బి.చంద్ర మోహన్, పరిశోధనల డీన్ ఆచార్య డా.ఎన్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గేట్ పరిక్ష ద్వారా ప్రతిష్టాత్మక విద్య సంస్థల లో ఎం.టెక్. చేయడానికి అర్హతే రావడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వా సంస్థలలోను ఉన్నత ఉద్యోగాలకు ఎంపిక అవ్వడం జరుగుతుందని తెలిపారు.

## బాపట్ల లో ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పండుగలను పురస్కరించుకొని బాపట్ల లో ఉన్న అన్ని సంఘాల పాస్టర్లు, ఎఫ్.డబ్ల్యు కోల్ బాపట్ల పట్టణం లో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమన్ని విలియమ్ బూత్ చర్చ్ కమెండర్ థామస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి రక్షణ కోసం ఈలోకంలో జన్మించారని, అందరిని సమానంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలని, సేవతో ఉండాలని చెప్పిన కరుణమయుడన్నారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన, పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. సూర్యలంక ఇండెన్ గ్యాస్ గూడెం వద్ద నుండి ప్రారంభమైన ఈ రన్‌ఫర్ జీపస్ విజయలక్ష్మి పురం మీదుగా కొత్తపేట , దగ్గుమల్లి వారిపాలెం ,విలియమ్ బూత్, అంబేద్కర్ సర్కిల్, గడియార స్తంభం సెంటర్, పాత బస్టాండ్ సెంటర్, చీల్ రోడ్డు సెంటర్, టీచర్స్ కాలనీ వరకు చేరుకుని తిరిగి సి. బి. జడ్ . చర్చ్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమం లో జయపాల్, ప్రదీప్, రవి బాబు,మాణిభూషణ్, జాన్ వెస్లీ, నోవహు, జాన్ బెన్నీ టీమ్, యూత్ పాల్గొన్నారు.

## పెరవలిపాలెంలో జనసేన ఇంటింటి ప్రచారం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గం లో జనసేన పార్టీ,తెలుగు దేశం పార్టీ,బి.జె.పి పార్టీలు బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు అఖండ మెజారిటీతో విజయం చేకూర్చాలని వేమూరు నియోజకవర్గ సమన్వయ కర్త ఊసా రాజేష్,ఆదేశాల మేరకు శనివారం పెరవలి పాలెం గ్రామం లో సూపర్ 6 కార్యక్రమం నిర్వహించటం జరిగింది.ప్రచార కార్యక్రమంలో చావలి గ్రామ సర్పంచ్ విష్టుమొలకల శ్రీనివాస రావురావు,వేమూరు మండల ఉపాధ్యక్షులు దాది సీతారామయ్య,మరియు పెరవలి పాలెం గ్రామ అధ్యక్షులు దాసరి రమేష్ వేమూరు నియోజకవర్గ నాయకులు దాసరి రంగా జంపని జన సేన గ్రామ అధ్యక్షులు బండారు నాగరాజు,కుచెల్లపాడు గ్రామ అధ్యక్షులు గాజుల తిరుముల రావు గారు,తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నలుకుర్తి లక్ష్మణ్ మరియు తెలుగు దేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

## దివ్యాంగ బాలల సహిత విద్యపై శిక్షణ కార్యక్రమం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సమగ్ర శిక్ష విభాగం బాపట్ల దివ్యాంగ బాలల సహిత విద్యపై ఒకరోజు శిక్షణ కార్యక్రమము ఏ బీ ఎం హై స్కూల్లో నిర్వహించారు. సమగ్ర శిక్ష ఏపీసి అధ్యక్షతన ప్రత్యేక అవసరాలు గల పిల్లలు విద్య గురించి అవగాహన కార్యక్రమం జరిగినది.ఏపీసి సమగ్ర శిక్ష ఎం. సుధాకర్ మాట్లాడుతూ సహిత విద్య కార్యక్ర మం గురించి జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, అంగ న్వాడి సూపర్వైజర్లకు అవగాహన కల్పించి తోడ్పడు అందించవలెనని కోరారు. జిల్లా సమన్వయకర్త మట్ట జ్యోత్స్న మాట్లాడుతూ ఆర్ బి డబ్ల్యు డి 2016 చట్టంలో ఉన్న 21 వైకల్యాలు గురించి వివరించారు. జిల్లాలోని సహిత విద్యావి భాగం సంరక్షిత వారిచే జరిగే కార్యక్రమాల గురించి ఐ.ఈ.ఆర్.పి దివ్యాంగ పిల్లలకు జరిగే సేవలు గురించి, టాప్స్ ఏ విధంగా ఉపయోగించుకోవాలో వివరించారు.

## యధేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి: ఆర్డీఓ హీలాషారోన్



నగరం, మేజర్‌న్యూస్: ప్రతి ఓటరు ఎలాంటి అసౌకర్యం లేకుండా యధేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పిస్తున్నామని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి బిఎస్ హీలాషారోన్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన నగరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఓటు హక్కు వినియోగంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఓటరు తమ ఓటును ఆయుధంగా మార్చుకోవాలన్నారు. వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని, ముందుగా తెలియజేసినట్లయితే వారికి వాహనాలు సిద్ధం చేస్తామన్నారు. పోలింగ్ బూత్‌లో ర్యాంప్ సదుపాయం కల్పిస్తామని, ఎవరైనా పోలింగ్ బూత్‌కు రాలేని వారికి హెూం ఓటింగ్ సదుపాయం ఉన్నందున రెవెన్యూ సిబ్బంది అలాంటి వారికి ఓటును అందజేస్తారన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసికొని మంచి పాలకులను ఎన్నుకోవాలని హీలాషారోన్ కోరారు. కార్యక్రమంలో మండల తహశీల్దారు ఏ. శ్రీశిల్ప, ఎంపీడీఓ ఎంకె చక్రపాణిప్రసాద్, డిప్యూటీ తహశీల్దారు మస్తాన్‌రావు, పంచాయితీ కార్యదర్శి అనిల్‌కుమార్, రెవెన్యూ, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కదిరి బాబురావును కలసిన దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ వైఎస్‌ఆర్సిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావును శనివారం హైదరాబాదులో తన నివాసం నందు కనిగిరి నియోజకవర్గం వైఎస్‌ఆర్సిపి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. మీ పూర్తి సహాయ సహకారాలు ఇచ్చి తన విజయానికి సహకరించాలని దద్దాల నారాయణ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి మరింత అభివృద్ధికి కృషి చేసే ప్రయత్నంలో భాగంగా సామాజిక న్యాయానికి బీసీ వర్గానికి చెందిన నిన్ను వైఎస్‌ఆర్సిపి కనిగిరి నియోజకవర్గం అభ్యర్థిగా నియమించారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నీతో పాటు మాపై ఉంచిన విశ్వాసాన్ని సాటి చెప్పేందుకు నీ విజయంతో పాటు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి రెడ్డి భాస్కర్ రెడ్డి విజయానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల జడ్పిటీసి సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి ,పీసీపల్లి ఎంపీపీ జఫన్యా ,వైసీపి నాయకులు పాలకొల్లు మల్లికార్జున రెడ్డి, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి,గడ్డం రంగారెడ్డి ,చోడా రవిచంద్ర రెడ్డి,బసవి చంద్రశేఖర్ ,తిరుపతిరెడ్డి,రామచంద్రారెడ్డి ,సతీష్ కుమార్ రెడ్డిఓకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు 50 % కూలి పెంచాలి: శ్రీధర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయం లో నిర్వహించిన పత్రిక సమావేశంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం వ్యవసాయ కూలీలపై జాలి చూపిస్తూ కేంద్రం కేంద్ర ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికలు వెళ్లే క్రమంలో 4 % నుండి 10 % కూలి రేటు పెంచిందని పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా పెంచిన రేట్లు పప్పు ఉప్పు కూడా రావని కనీసం 50 % పెంచాలని శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో 80 % మంది ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ ప్రజలు వ్యవసాయంపైనే జీవనం సాగిస్తున్న కూలీలు ఉన్నారని గ్రామీణ ప్రాంతాలలో వలసల నివారణ కొరకు సిపిఐ పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే ఎం యు)ఆధ్వర్యంలో గ్రామాల్లో ఉన్న పేదలు వలస వెళ్లకుండా ఉండేందుకు పార్లమెంట్లో గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని తీసుకురావడం జరిగింది కానీ నరేంద్ర మోడీ, జగన్ మోహన్ రెడ్డి చట్టాన్ని నీరుగార్చారని సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో పేదలు భుక్తి కోసం సుదూర ప్రాంతాలకు వలస వెళ్లే క్రమంలో బస్సు సౌకర్యాలు లేక ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాలపై ప్రయాణాలు చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు, ఇళ్ల వద్ద ఉన్న పిల్లలకు తల్లిదండ్రులు ఆదరణ కరువై విద్యాబుద్ధులకు దూరమవుతున్నారు అందుకోసం గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం సక్రమంగా నిర్వహించి వారికి పనిచేసే ప్రాంతంలో మౌలిక వసతులను ఏర్పాటు చేసి 300 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు కూలీ ఇవ్వాలని అదేవిధంగా పని ప్రాంతంలో ఎండ తీవ్రతకు సౌకర్యాలైన టెంట్లు, త్రాగునీరు, మజ్జిగ, ప్రథమ చికిత్స కిట్ కల్పించాలి. పని ప్రదేశానికి వెళ్లే సమయంలో ఐదు కిలోమీటర్లు దాటితే 15 రూపాయలు అదనంగా ఇచ్చి అన్ని సౌకర్యాలు కల్పించాలని నిన్న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నాలుగు నుండి పది % కాకుండా పెరిగిన ధరలకు అనుగుణంగా గతం కంటే 50% కూలి పెంచి, గ్రామీణ ప్రాంతాల్లో వంద రోజులు పని ఏవిధంగా జరుపుతున్నారో అదేవిధంగా పట్టణ ప్రాంతంలోని పేదలకు కూడా గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించి పట్టణ పేదలను కూడా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ( బికేఎంయు )జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్ది భాగ్య శ్రీధర్, మామిడి బత్తుల అశోక్ డిమాండ్ చేశారు.

## చదలవాడలో వీరమహిళల ప్రచారం



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ, తెలుగు దేశం పార్టీ,బిజెపి బలపరి చిన ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబును అఖండ మెజారిటీతో విజయం చేకూర్చాలని వేమూరు నియోజకవర్గ సమన్వయ కర్త ఊసా రాజేష్ ఆదేశాల మేర మండలంలోని చదలవాడ గ్రామం లో శనివారం 114 బూత్ లో సూపర్ 6 కార్యక్రమం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షురాలు బొల్లిముంత విజయలక్ష్మి నిర్వహించటం జరిగింది.ఇందులో భాగంగా జనసైనికులు మరియు వీర మహిళలు పాల్గొని కూటమి రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు వివరాలను ఇంటింటికి తెలియపరిచారు.

## పదవీ విరమణ సన్మాన మహెూత్సవము



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం అన్నవరపు వారి ఉన్నత పాఠశాలలో 35 సంవత్సరములు విధి నిర్వహణ చేసి పదవీ విరమణ చేసిన ఎస్ వి ఆర్ వి ప్రసాద్ ను అన్నవరపు విద్యాబివర్ధిని సంఘం, పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు.కమిటీ కార్యదర్శి, కరస్పాండెంట్, ఉపాధ్యక్షులు బొమ్మిశెట్టి హరినాధ మురళి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది, పాఠశాల పాలకవర్గం, ఉన్నతాధికారుల,తోటిఉపాధ్యాయుల మన్ననలు పొందిన ప్రసాద్ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షులు వై.వి నరసింహారావు,కొంపల్లి గంగాధర్ రావు,దీక్షితులు, పురం సాంబ శివరావు, యడ్ల.సత్యవతి (ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయురాలు) పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు

**మొదటి పేజీ తరువాయి** ఓటర్ల జాబితాలో నమోదు కోసం వచ్చిన దరఖాస్తులు ఈ నెల 16వ తేదీ నాటికి 5,457 పెండింగ్ ఉన్నట్లు చెప్పారు. జిల్లాలో 3,30,516 ఫోటో ఓటరు గుర్తింపు కార్డులు జనరేట్ కాగా, వాటిలో 2,82,923 కార్డులను రిజిస్టర్ పోస్టు ద్వారా ఓటర్లకు పంపించామన్నారు. ప్రింటర్ల నుంచి మరో 3,546 కార్డులు రావాల్సి ఉందని, 42,896 కార్డులు పోస్టల్ డిపార్ట్మెంట్ వద్ద పంపిణీ ప్రక్రియలో ఉన్నట్లు చెప్పారు. కాగా పోస్టాఫీస్ నుంచి డెలివరీ కాకుండా 1,151 కార్డులు వెనక్కి వచ్చాయని, వీటిని బి.ఎల్.ఓల ద్వారా ఓటర్లకు పంపిణీ చేశామన్నారు. ఎపిక్ కార్డులు లేని ఓటర్లు ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల ఇతర గుర్తింపు కార్డులను చూపించి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని చెప్పారు. ఒంగోలులోని రైజ్ కాలేజీలో రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. కాగా, ఐదు నియోజకవర్గాలకు సంబంధించి ప్రత్యేకంగా మధ్యంతర (ఇంటర్మీడియట్) స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేశామన్నారు. యర్రగొండపాలెం నియోజక వర్గానికి మార్కాపురంలో గుర్తించామన్నారు. దర్శి, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాలకు స్థానికంగానే మధ్యంతర స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేశామన్నారు. వచ్చే నెల 12వ తేదీన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ.వి.ఎంల మొదటి విడత ర్యాండమైజేషన్ నిర్వహిస్తామన్నారు. మే 2వ తేదీన ఎన్నికల పరిశీలకులు, పోటీ చేస్తున్న అభ్యర్థుల సమక్షంలో రెండవ విడత ర్యాండమైజేషన్ చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు మాన పవర్ మేనేజ్మెంట్, ట్రైనింగ్ మేనేజ్మెంట్, మెటీరియల్ మేనేజ్మెంట్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, కంప్యూట రైజేషన్, సైబర్ సెక్యూరిటీ, స్వీప్, శాంతిభద్రతలు, ఈ.వి.ఎం మేనేజ్మెంట్, ఈ.వి.ఎం స్టోరేజీ, కౌంటింగ్ లొకేషన్స్, మోడల్ కోడ్ అమలు, ఎన్నికల వ్యయ పరిశీలన, పోస్టల్ బ్యాలెట్స్, ఎం.సి.ఎం.సి., కమ్యూనికేషన్ ప్రణాళిక, ఓటర్ల జాబితా సవరణ, హెల్ప్ లైన్ ఫిర్యాదులు, ఎలక్షన్ అబ్జర్వర్స్కు సహాయంపై జిల్లాస్థాయిలోనూ, నియోజకవర్గ స్థాయిలోనూ ప్రత్యేక నోడల్ ఆఫీసర్లను నియమించామన్నారు. అదే విధంగా సి-విజిల్, కాల్ సెంటర్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి, ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా పర్యవేక్షించడానికి ఎలక్ట్రానిక్ మీడియాలోనూ, సోషల్ మీడియాలోనూ వచ్చే కథనాలను పరిశీలించడానికి, స్వీప్, సువిధ యాప్ ద్వారా వచ్చే అప్లికేషన్లను పరిష్కరించడానికి, ఎన్నికల వ్యయ నిర్వహణ మరియు ఎన్నికల వెబ్ కాస్టింగ్ పరిశీలించడానికి కూడా జిల్లా స్థాయిలో పలువురు అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించామని చెప్పారు. వాలంటీర్లు, ఉద్యోగులు, పోలింగ్ స్టేషన్లు, డోర్ నెంబర్లలో తప్పులు, ఓటర్లకు బహుమతుల పంపిణీకి సంబంధించి ఇప్పటివరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సి.ఈ.ఓ) కార్యాలయం నుంచి 29 ఫిర్యాదులు రాగా, వాటిలో 25 పరిష్కరించి నివేదిక సమర్పించామని కలెక్టర్ తెలిపారు. మిగిలిన ఫిర్యాదులను వెరిఫై చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన, రాజకీయ పార్టీల సమావేశాల నిర్వహణ, నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగులు, వాలంటీర్లు వ్యవహరిస్తున్నారంటూ పత్రికలలో వచ్చిన 84 వార్తలపై విచారణ జరిపి చర్యలు తీసుకున్నామన్నారు. ఒక రెగ్యులర్ ఉద్యోగి, ఏడుగురు కాంట్రాక్టు ఉద్యోగులు, 20 మంది వాలంటీర్లు, ఇద్దరు రేషన్ షాపు డీలర్లపైన చర్యలు తీసుకున్నామని చెప్పారు.

ఎన్నికల సంఘం నిర్దేశం మేరకు అర్హులు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ప్రకటనలకు ముందుగానే అనుమతి ఇవ్వడానికి జిల్లా స్థాయిలో ఎం.సి.ఎం.సి. కమిటీ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సువిధ యాప్ ద్వారా కూడా సభలు, ర్యాలీలు, వాహనాలపై లోడ్ స్పీకర్లతో ప్రచారం, తదితర అనుమతుల కోసం 334 అర్జీలు వచ్చాయని, వీటిలో 211 అర్జీలను ఆమోదించామన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చును పరిశీలించడానికి, ఓటర్లను ప్రలోభ పెట్టేలా డబ్బు, ఇతర వస్తువుల రవాణాను అడ్డుకునేందుకు 24 ఎఫ్.ఎస్.టి., 40వి.ఎస్.టి., 25ఎస్.ఎస్.టి., 9 వి.వి.టి., 9 అకౌంటింగ్ టీములు, 9 ఏ.ఈ.ఓ. ల టీములు, 50 ఎం.సి.సి. టీములు, 263 సెక్టార్ ఆఫీసర్లను నియమించామన్నారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ, టి.డి.పి., జనసేన, కాంగ్రెస్, బి.ఎస్.పి., బి.జె.పి. కలిపి జిల్లాలో ఇప్పటి వరకు రూ 18,54,500లను ఎన్నికల ప్రచార నిమిత్తం ఖర్చు చేశాయన్నారు. అదే విధంగా ఓటర్లను ప్రలోభ పెట్టేలా తరలిస్తున్న రూ.75,46,985ల విలువైన నగదు, వస్తువులను స్వాధీనం చేసుకున్నామ న్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలో పార్టీలు, అభ్యర్థులకు వ్యతిరేకంగా వచ్చిన వార్తలు, ఫిర్యాదులపై ఆయా పార్టీలకు, అభ్యర్థులకు నోటీసులు పంపించి వివరణ తీసుకున్నామన్నారు. జిల్లాలోని మొత్తం 2,183 పోలింగ్ స్టేషన్లకు గాను, 486 పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మకమైనవిగా గుర్తించామన్నారు. అయినప్పటికీ స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరిగేలా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 28వ తేదీన పోలింగ్ సిబ్బందికి మొదటి విడత ర్యాండమైజేషన్ కూడా నిర్వహించామన్నారు. పి.ఓ.లకు, ఏ.పి.ఓ.లకు ఏప్రిల్ 5, 7వ తేదీలలో మొదటి విడత శిక్షణ ఇస్తామన్నారు. ఓటు విలువను తెలియజేస్తూ జిల్లావ్యాప్తంగా విస్తృత స్థాయిలో స్వీప్ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో ఈసారి ఓటింగ్ శాతం పెరిగేలా వారిలో ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, వివిధ విభాగాల నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఏ కష్టం వచ్చిన అండగా ఉంటా:బూచేపల్లి



దర్శి మేజర్‌న్యూస్: ఏ కష్టం వచ్చిన మీకు అండగా ఉంటా, మాట మీద నిలబడే వ్యక్తి జగన్ మాట తప్పే వ్యక్తి చంద్ర బాబు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఇంటికి నవరత్నాలు అందించి వారి ముఖాల్లో వెలుగు నింపాడు అని అన్నారు. 99 శాతం ఇచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా ఏకైక లక్ష్యం అన్నారు. జిల్లా పరిషత్ నిధుల నుండి రాజంపల్లీ అభివృద్ధి చేస్తున్నామన్నారు ఏ కష్టం వచ్చిన మీ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అందుబాటులో ఉన్నాడని గుర్తు పెట్టుకోవాలి అన్నారు. ఏప్రిల్ 7వ తేది పొదిలి లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం సభ జరుగుతుంది అని ఈ సభను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి(బన్నీ), గ్రామ సర్పంచ్ విజయ్,ఎంపీపీ సుధా రాణి, సొసైటీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాసేవకే 'గొట్టిపాటి' కుటుంబం అంకితం

**మొదటి పేజీ తరువాయి** లేకపోయిన దర్శి కార్యకర్తలు, నాయకులు పోరాట పటిమ భేష్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో టిడిపి అభ్యర్థులును గెలిపించి రాష్ట్ర పార్టీకే దర్శి కార్యకర్తలు రోల్ మోడల్‌గా నిలిచారని అన్నారు. మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు మాట్లాడుతూ కార్యకర్తలు ఏక తాటిపై ఉండి పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. దర్శిలో విజయం చంద్రబాబు గిఫ్ట్ అన్నారు. రెండో వార్డు కౌన్సిలర్ విసి రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ గల పార్టీ టిడిపి అని ఒక్క మెసేజ్‌తో వేలాదిగా కార్యకర్తలు హాజరు అయ్యారని ఇదే వైకాపాలో అయితే వారం రోజులు నుండి ఫోన్‌లు చేయటం వారికి వాహనాలు ఏర్పాటు చేయటం, ఖర్చులకు డబ్బులు ఇస్తేనే వస్తారని, టిడిపిలో స్వచంధంగా ఇంతమంది కార్య కర్తలు హాజరు అవటం శుభ పరిణామం అన్నారు. ఇటువంటి పార్టీలో చేరడం నాకు చాలా గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంనకు ముందుగా జనసేన నాయకులు షేక్ ఇర్షాద్ మృతి చెందారు. నిమిషం పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి గాటించారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి, జనసేన, టిడిపి నాయకులు పాల్గొని ప్రసగించారు.

# ధ్యాన యోగ సాధనతోనే పరిపూర్ణ ఆరోగ్యం

– సాధన కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ దినేష్‌కుమార్ –





ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని రంగారాయుడు చెరువు గాంధీ పార్క్ ఆవరణలో గత పది సంవత్సరాల నుండి నిత్య యోగ-ధ్యాన సాధన చేస్తున్న యోగసాధకులకు (108 సూర్య నమస్కారములు చేసిన) ప్రపంచ రికార్డ్ ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ బహుకరించారు. అదే విధంగా సాధన కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యాన యోగ సాధనతో పరిపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని తెలియజేశారు. 10 సంవత్సరాల నుండి సాధన చేస్తున్న యోగ సాధకులను అభినందించారు. యోగ శిబిరాన్ని నిర్వహిస్తున్న గోపాల్ రెడ్డి, మురళి, తాతా ప్రసాద్‌ని అభినందించారు. యోగ శిబిరం నిర్వాహకులు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎండకు వానకు అనేక ఇబ్బందులను భరిస్తూ పది సంవత్సరాల నుంచి సాధనలో ఉన్నామని తన యందు దయ ఉంచి అనుమతి ఇచ్చినచో తామందరం కలిసి ఒక షెల్టర్ ఏర్పాటు చేసుకుంటామని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా యోగా గురు శ్రీ పతంజలి శ్రీనివాస్, సుధీర్ వ్యవహరించారు. పతంజలి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈరోజు ప్రపంచంలో ఎక్కడైనా సరే వరల్డ్ రికార్డ్ 108 అని యూట్యూబ్ లో టైప్ చేసినట్లయితే మన ప్రకాశం జిల్లా మొదటి స్థానంలో కనిపిస్తుందని అంత గొప్ప స్థానాన్ని పొందటానికి ముఖ్యకారకులైన కలెక్టర్‌కి ధన్యవాదాలు తెలియజేసుకున్నారు.

అలాగే అంగ వికలాంగులైన కూడా ఎంతో అద్భుతంగా 108 పర్యాయాల సూర్య నమస్కారాలు చేసిన విద్యార్థులకు కూడా ప్రశంస పత్రాలు అందించడం జరిగింది. తదుపరి అమృత ఆహారం స్వీకరించారు.

# ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా లీగల్ అడ్వైసర్‌గా అడ్వకేట్ నర్రావుల శ్రీనివాస్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సెల్ జిల్లా లీగల్ అడ్వైసర్‌గా అడ్వకేట్ నర్రావుల శ్రీనివాస్ నియమితులైయ్యారు. ఇండియన్ హ్యూమన్ రైట్స్ జిల్లా జనరల్ సెక్రటరి కేనెల్ల శ్రీనివాస చారి నియామక పత్రం అడ్వకేట్ నర్రావుల శ్రీనివాస్‌కి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మనిషికి జీవించే హక్కు, వాక్కు స్వతంత్రం, సమానత్వంపు హక్కు, పని చేసుకునే హక్కు, దోపిడీని వ్యతిరేకంచే హక్కు, మత స్వేచ్ఛ ఇంకా అనేక హక్కులు రాజ్యాంగం మనకు కల్పించిందన్నారు. అవి భంగం కలిగినపుడు ఇండియన్ హుమ్మన్ రైట్స్ వంటి సంఘాలు వాటి పరిరక్షణ కోసం శ్రమించద్దాం ఇండియన్ హ్యూమన్ రైట్స్ గొప్పదనం అని, అటువంటి సంఘంలో లీగల్ అడ్వైసర్ గా బాధ్యతలు ఇచ్చినందుకు ధన్యవాదములు తెలిపారు. మానవ హక్కుల విఘటం కలిగినపుడు మానవ హక్కుల్లా సంఘాలు తన అంతట తను స్వయంగా కేసు ను నమోదు చేయవచ్చని తెలియచేశారు. తద్వారా ప్రజలకు న్యాయం చేయవచ్చని చెప్పారు.

# మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్ : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న ముండ్లమూరు మోడల్ స్కూల్,జూనియర్ కళాశాల నందు 2024- 25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె .పూర్ణచంద్రరావు గారు తెలియజేశారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశము కోరు విద్యార్థులు తమ దరఖాస్తులను 28-03-24 నుండి 22-5-2024 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.ఫీజు ఓసి, బీసీ, ఈడబ్ల్యూఎస్ 200 ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 150 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. అలాగే 6వ తరగతికి దరఖాస్తు చేయు గడువును 06-04-2024 వరకు పొడిగించినట్లు తెలియజేసారు.

కావున జిల్లాలోని పదవ తరగతి పూర్తి చేసిన, మండలంలోని 5 వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కె .పూర్ణచంద్రరావు కోరారు.

## తాగునీటి సమస్య లేకుండా చేతి పంపులు ఏర్పాటు



నగరం, మేజర్‌న్యూస్ : వేసవి కాలం అయినందున ప్రజలు తాగునీటికి ఎలాంటి సమస్య తలెత్తకుండా నూతనంగా చేతి పంపులు ఏర్పాటు చేశామని మండల పరిధిలోని ధూళిపూడి నార్త్ గ్రామ పంచాయితీ సర్పంచ్ కురగంటి హేమామృతం అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ గ్రామంలో పాడైపోయిన పంపుల స్థానే నూతన పంపులు అమర్చటం, తాగునీటి అవసరాన్ని గుర్తించిన ఇతర ప్రదేశాల్లో కొత్త పంపులు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు కురగంటి ఆనంద్ కుమార్, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ జగన్ వస్తేనే సంక్షేమ పథకాలు



కనిగిరి, మేజర్‌న్యూస్: సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్ళీ ఆయన్ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి, ఎంపిపి దంతులూరి ప్రకాశం అన్నారు. శనివారం మండలం లోని చల్లగిరిగల ,నందన మారెళ్ళ, సిహెచ్ కొత్తపల్లి, గ్రామపంచాయతీలో నాయకులతో సమావేశం నిర్వహించి అనంతరం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఎంపీ అభ్యర్ధీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జె.స్వర్ణ కుమార్, ఎంపిటిసి సభ్యురాలు అల్లు నర్సమ్మ, నాయకులు సంగటి మహేంద్ర, కృష్ణారెడ్డి, వెంకట సుబ్బయ్య, మిట్ట రమేష్, జి.ఆదిరెడ్డి, ఎమ్.మాధవరావ్, మోషే, వెంకట్రావు, నర్సయ్య, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శ్రీను, రవి, తిరుపాలు, నారాయణ, మల్లికార్జున, ప్రసాద్, గృహ సారధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు పాల్పడిన యువకుని ప్రాణాలు కాపాడిన బాపట్ల జిల్లా పోలీస్



బాపట్ల,మేజర్‌న్యూస్:బాపట్ల జిల్లా కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల వయస్సు కలిగిన కట్ట సుబ్బారావు, సన్నాఫ్ లోకయ్య వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు వీడియో రికార్డు చేసి దానిని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ కంట్రోల్ రూమ్ కి పంపించడంతో సిబ్బంది వెంటనే బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సమాచారం అందించారు. యువకుడిని రక్షించాలని ఇంకొల్లు సిఐ బత్తుల శ్రీనివాసరావుకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ. వెంటనే కారంచేడు పోలీస్ స్టేషన్ సిబ్బంది ద్వారా సాంకేతిక పరిజ్ఞాన్ని ఉపయోగించుకొని సెల్ టవర్ లొకేషన్ ను ఆధారంగా చేసుకొని హెడ్ కానిస్టేబుల్ బ్రహ్మానందం, హెూంగార్డ్ శరత్ బాబు యువకుడు ఉన్న ప్రదేశానికి చేరుకొని, అతడిని కాపాడి కౌన్సిలింగ్ ఇచ్చి అతని తాత కట్ట సంజీవరావుకి అప్పగించారు. త్వరిత గతిన స్పందించి సాంకేతిక పరిజ్ఞాన్ని ఉపయోగించుకొని యువకుని ప్రాణాలు కాపాడిన ఇంకొల్లు సిఐ ని, కారం చేడు పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# గొట్టిపాటి విజయహెూ అంటున్న తెలుగు తమ్ముళ్లు



కురిచేడు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోసం ఎప్పుడు ఎప్పుడు ఎదురు చూ స్తూ నిరాశ నిస్పృహలో ఉన్న తెలుగు తమ్ముళ్లకు శుక్రవారం తీపి కబురు అందింది. శనివారం దర్శి నియోజ కవర్గంలో గొట్టిపాటి శ్రీలక్ష్మికి తెలుగు దేశం పార్టీ అధిష్టానం నుంచి దర్శి నియోజకవర్గానికి అభ్యర్థినీగా ప్రకటించిందని తెలిసి దరిశి నియోజక వర్గం తెలుగు తమ్ముళ్లు నూతన ఉత్సాహం పరవాళ్ళు తొక్కుతుంది. బులెట్ ఎప్పుడు వచ్చింది అన్నది ముఖ్యం కాదు పేలిందా లేదా అది ముఖ్యమని దర్శి నియోజకవర్గంలో టిడిపి పార్టీ తరఫున గొట్టిపాటి శ్రీలక్ష్మిని గెలిపించుకుంటామని దిమాను వ్యక్తం చేస్తున్నా రు. అంతేగాక గొట్టిపాటి శ్రీలక్ష్మి గొట్టిపా టి నరసయ్య కుమార్తెని, వరుసకు గొట్టిపాటి రవి కుమార్‌కు చెల్లెలు కనుక జిల్లాలో గొట్టిపాటి రవికుమార్ అండదండలు కూడా దర్శి నియోజకవర్గం తెలుగు తమ్ములకి ఉంటాయి కనుక రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళ్లి విజయాన్ని టిడిపి పార్టీ జెండాని దర్శి నియోజకవర్గంలో ఎగరవేయ డం తప్పదని తెలుగు తమ్ముళ్లు అంటు న్నారు. అంతేగాక నియోజకవర్గంలో ముండ్ల మూరు తాళ్లూరు కురిచేడు మండలాల్లో ఆధిపత్యం ఉంటుందని వారు దీమాని వ్యక్తం చేశారు. మిగిలిన దరిశి దొనకొండ మండలాల్లో కొంత శ్రమిస్తే మంచి మెజార్టీని టిడిపి వశం చేసుకోవచ్చని టిడిపి శ్రేణులు అంచనా వేస్తున్నారు. తాళ్లూరు ముండ్లమూరు మండలాల్లో మొదటి నుంచి అద్దంకి నియోజకవర్గం లో మిళితమై ఉన్నందువల్ల ఆ రెండు మండలాల ప్రజలతో గొట్టిపాటి కుటుంబానికి మంచి సంబంధాలు ఉన్నాయని, కురిచేడు మండలంలో కూడా గొట్టిపాటి రవి అభిమానులు ఎక్కువగా ఉన్నారు కనుక ఎవరికి వారు బాధ్యతలు తీసుకొని రాజకీయం గా ముందుకు వెళ్తారు. కనుక ఇచ్చిన కొంత సమ యమైనా గొట్టుపాటి శ్రీలక్ష్మి కి విజయాన్ని తెలుగు తమ్ముళ్లు అందించే యోచనలోఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక గొట్టిపాటి శ్రీలక్ష్మి కడియాల వెంకటేశ్వరరావు కోడలు అయినందువల్ల కురిచేడు మండలంలోని చాలామంది తమ పేషెంట్ కుటుంబాలు ఉన్నాయని వారితో సన్నిహిత సంబంధం ఉండటం వల్ల తమకి రాజకీయ లబ్ధి చేకూరుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఒక వారంలో అన్ని మండలాల్లో తెలుగు తమ్ముళ్లలో ఉన్న అంతర్గతంగా ఉన్న చిన్న చిన్న అభిప్రాయ భేదాలను సమన్వయం చేసి ఒక తాటిపై తీసుకురావటం, తరువాత వైయస్సార్సీపి అసమ్మతి వర్గాన్ని తమ పార్టీ వైపు చాలా ప్రయత్నాలు చేయటం తరువాత ఐదు మండలల పంచాయతీల ప్రజలను కలిసి తమ అడుగులు ప్రజాసేవ కోసమేనని తమకు సహకరిస్తే దర్శి నియోజకవర్గానికి తాము అందించే సేవలను గురించి వివరించి ఎవరు ఇంతవరకు చేయని విధంగా దర్శి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసే విధంగా తమ ప్రణాళికను లక్ష్యాలను చెప్పటం జరుగుతుందని గొట్టిపాటి శ్రీలక్ష్మి సన్నిహిత వ్యక్తుల నుండి సమాచారం. ఇటు అన్న రవికుమార్ దీవె నలు ఆశీస్సులు ఉంటే కచ్చితంగా రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ దర్శి నియో జకవర్గంలో విజయ కేతనం ఎగరవేయటం ఖాయం అని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆస్తులు ఆక్రమిస్తే చర్యలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని కనిగిరి- పామూరు రోడ్ నందు కొత్తూరులోని వెన్నెల అపార్ట్మెంట్, ఆంజనేయస్వామి దేవస్థానం మధ్యగల ఖాళీ స్థలం సర్వేనెంబర్ సర్వే నెంబర్ 531లో ఉన్న ఖాళీ స్థలం కనిగిరి పురపాలంకు చెందినదని కనిగిరి పురపాలక సంఘం కమిష నర్ రంగారావు తెలిపారు. సదరు స్థలము ఎవ్వరి స్వాధీ నంలో లేదని చెప్పారు. సదరు స్థలమును ఆక్రమించిన వారిపై చట్ట రీత్య చర్యలు తీసుకోబడునని హెచ్చరిం చారు. ఆ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## నేడు ఉచిత అవగాహన సదస్సు

కనిగిరి, మేజర్‌న్యూస్: కెటిసి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ కెటిసి పాపారాయుడు అధ్యక్షతన స్థానిక కెటిసి స్టడీ సర్కిల్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు 10వ తరగతి పూర్తయిన విద్యార్థుల కోసం పదవ తరగతి తర్వాత కోర్సులపై ఉచిత అవగాహన సదస్సు, సాయంత్రం నాలుగు గంటలకు ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ తర్వాత కోర్సులపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు డాక్టర్ కె టి సి పాపారా యుడు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ అవకాశాన్ని పదవ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థిని, విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

## బైకును ఢీ కొట్టిన కారు





మద్దిపాడు, మేజర్‌న్యూస్: బైకును కారు ఢీకొట్టడంతో ఒకరు గాయపడ్డారు. ఈ ఘటన మద్దిపాడులో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం చీమకుర్తి మండలం క్రిస్టియన్ పాలెంకు చెందిన వంకాయలపాటి ఎలీషా ద్విచక్ర వాహనంపై ఒంగోలు నుంచి గుంటూరు వైపు వెళ్తుండగా మార్గమధ్యలో దొడ్డవరపాడు పరిధిలోని భారత్ పెట్రోల్ బంక్ దగ్గరకు వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొట్టడంతో ఎలీషా గాయపడ్డాడు. అంబులెన్సు ద్వారా కిమ్స్ హాస్పటలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

# వెనుకబడిన వర్గాలకు రూ 4వేలు పెన్షన్

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో లో బలహీన వర్గాలకు చెందిన బీసీ రక్షణ చట్టం మరియు 50 సంవత్సరాలు నిండిన ప్రతి బీసీ కులాల వారికి 4000 రూపాయల పెన్షన్ మంజూరు చేస్తామని చెప్పడం చాల ఆనందదాయకమని వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లిఖార్జున రావు తెలియజేసారు.మండలంలోని పల్లికోన గ్రామంలో క్లస్టర్-2 గ్రామాలకు సంబంధించిన బీసీ వర్గాలతో శనివారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మల్లికార్జునరావు మాట్లాడుతూ,బీసీ కులాల వారికి నేటి మానవ జీవన విధానం అనుగుణంగా 50 సంవత్సరాలు నిండినవారికి పెన్షన్ ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని, అదేవిధంగా వారి హక్కులను పరిరక్షించుకోవాడనికి బీసీ రక్షణ చట్టాన్ని తీసుకురావడం సమాజంలో వారు ధైర్యం గా జీవించడానికి వుమ్మడి మేనిఫెస్టో ఉపయోగపడుతుంద ని తెలియజేసారు.అంతే కాకుండా బీసీ కులాల వారి కులవృత్తులు ప్రోత్సహిస్తూ వారు ఆర్థికంగా మెరుగుపడటానికి అన్ని విధాలుగా బీసీలను ముందు వుంచే విధంగా తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ లు చేస్తున్నాయని చెప్పారు.వేమూరు నియోజకవర్గంలో మన ప్రియతమ నేత మాజీ మంత్రి వర్యులు నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో మన బీసీ కులాలకు అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని రాబోయే ఎన్నికలలో మన ఆనంద్ బాబు గారిని భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని దానికి మన బీసీ కులాల తోపాటు ఎస్సీ ,ఎస్ టీ కులాలు అందరూ కలిసి మన ఆనందబాబును గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వాకా శేషు బాబు,మోటూరు పుణ్య శ్రీనివాసరావు,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రాయన ప్రసా ద్,పోతార్లంక రాజేష్,కే కుమార స్వామి, ఉల్లంగుంట వెంకట్రావ్, రాజులపాటి వేంకటేశ్వర రావు,పురమ నాగరాజు, వామనపల్లి కోటేశ్వరరావు,గుర్రం నాగబాబు, జొన్న సురేష్, వాకా శ్రీను,శొంఠి సుబ్బారావు,బడుగు వెంకట నారాయణ,బొర్రా గాంధీ,తదితర నాయకులు పాల్గొన్నారు.



# కేంద్ర సాయుధ బలగాలతో సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన బాపట్ల జిల్లా పోలీస్

బాపట్ల, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగిం చుకునే విధంగా వారికి పోలీస్ శాఖ అండగా ఉంటుందనే భరోసాను కల్పించడానికి బాపట్ల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలలో ఉన్న సమస్యాత్మక గ్రామాలలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలతో సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు రాజ్యాంగం ద్వారా వారికి సంక్రమించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు



మార్చి 30న జిల్లాలోని బాపట్ల రూరల్, మార్టూరు, సంతమాగులూరు, భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ ల పరిధిలోని సమస్యాత్మకమైన గ్రామాలలోని ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారిలో ధైర్యాన్ని నింపే విధంగా కేంద్ర సాయుధ బలగాలతో పోలీస్ అధికారులు, సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాయపాలెం, జమ్ములపాలెం గ్రామంలో సిఐ వై.శ్రీహరి ఆధ్వర్యంలో ఎస్.ఐ వి.రవిశంకర్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.మార్టూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కోలలపూడి, కోణంకి, బొల్లాపల్లి గ్రామాలలో మార్టూరు సిఐ ఎస్.వి. రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సంతమాగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్లలచెరువు, కామేపల్లి, పాతమాగులూరు గ్రామాలలో సంతమాగులూరు సిఐ కె.నరసింహారావు ఆధ్వర్యంలో సంతమాగులూరు ఎస్.ఐ పి.సురేష్, వారి సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్లటూరు, భట్టిప్రోలు, అద్దేపల్లి గ్రామాలలో భట్టిప్రో లు ఎస్.ఐ కె.శ్రీనివాసరావు వారి సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

## ఉగ్ర సమక్షంలో టిడిపిలో చేరిక



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో పారా వెంకటేశ్వర్లు టిడిపిలో చేరారు. శనివారం కనిగిరిలోని ఉగ్ర క్యాంపు కార్యాలయంలో మండలంలోని వగ్గంపల్లి పంచాయతీలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పారా వెంకటేశ్వర్లు, డబ్బు కొట్టు వెంకటేష్, మూగయ్య, పాములపాటి రమణయ్య వైసీపీ వీడి టిడిపిలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయం అని ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేసే అఖండ మెజారిటీ తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, మోరుబోయిన గంగరాజు యాదవ్, రెక్కల వెంకట రమణారెడ్డి, యారవ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృషితో డాక్టరేట్ అందుకున్న ఆకుపాటి వెంకటేష్

- ఆకుపాటి సమాజసేవను గుర్తించిన ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ
- అభినందించిన యూనివర్సిటీ సభ్యులు





పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి యువ నాయకులు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ సామాజిక సేవలో విశేషమైన సేవలు అందించినందుకు ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ రేట్ అందించి గౌరవించింది. తమిళనాడులోని హెసూర్ ప్రాంతంలో యూనివర్సిటీ ఏర్పాటు చేసిన సామాజిక సేవ విభాగంలో యూనివర్సిటీ సభ్యులు ఆకుపాటిని ఘన ంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ సభ్యులు మాట్లాడుతూ సామాజిక సేవలో ఆకుపాటి సేవలను అభినందిస్తున్నామన్నారు. నాటి నుంచి నేటి వరకు మండలంలో ఆకుపాటి నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలు ఆకర్షింప చేశాయన్నారు. అన్నదాన కార్యక్రమాలు, పేదలకు ఆర్థిక సహాయ సహకారాలు, దేవాలయాల నిర్మాణానికి సహకారం, పలు హాస్పిటల్‌కు, వికలాంగులకు, పాఠశాలకు, సచివాలయాలకు స్థలాలు బహుకరించడం, పలు ఆలయాలకు చర్చిలకు మసీదులకు వాటర్ ఫ్రిజ్లు బహుకరణ, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ప్రజా సమస్యలపై పోరాటం చేయడం, కరోనా సమయంలో వేలాది మ ందికి మాస్కులు శానిటైజర్లు , బియ్యం నిత్యావసరాల పంపిణీ, కరోనా సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆర్థిక సహకారం అందించడం, హెల్త్ క్లినిక్‌లకు ఫర్నిచర్లు అందించడం లాంటి ఎన్నో బృహత్తరమైన సహాయ కార్యక్రమాలను సమాజానికి అందించి నందు వల్ల గౌరవ డాక్టరేట్‌కు అర్హత సాధించినట్లు వార న్నారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ సమా జ సేవలో తన వంతు సహకారం ఎప్పుడూ ఉం టుందని, భవిష్యత్తులో ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి పేద ప్రజలకు, సమాజానికి సేవ చేయాలనే దృక్పథంతో ఉన్నట్లు ఆయన తెలిపారు. అవార్డు పొందడం చాలా ఆనందం గా ఉందన్నారు. తనకు ప్రోత్సహించిన తల్లిద ండ్రులకు కుటుంబ సభ్యులకు బంధుమిత్రు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.

## అన్నంగిలో మంత్రి మేరుగు తనయుడు చందన్ నాగ్ ఎన్నికల ప్రచారం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్నంగి గ్రామంలో వైసీపీ అభ్యర్థి మెరుగు నాగార్జున తనయుడు మెరుగు చందన్ నాగ్ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన తండ్రి మేరుగు నాగార్జునను, ఎంపీ అభ్యర్థి నందిగాం సురేష్‌ల విజయానికి కృషి చేయాలని కోరారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరిగి ప్రచార కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, జెడ్పీటీసీ సభ్యులు భర్తతేళ్ల పుల్లారావు, సర్పంచ్ పల్లపాటి లోకేశ్వరి అన్వేష్, ఎంపీటీసీ రావిపాటి వెంకట సుజాత రమేష్, నాయకులు రావిపాటి వెంకట సుబ్బయ్య,తన్నీరు అంకమ్మరావు, సచివాలయం కన్వీనర్ వేముల సుబ్బారావు, దుడ్డు వినోద్ కుమార్, అంబటి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం: వైసీపీ అభ్యర్థి దద్దాల



కనిగిరి, మేజర్‌న్యూస్: పేదల సంక్షేమమే వైసీపి ప్రభుత్వ ధ్యేయంగా సీఎం జగన్మోహన్రెడ్డి నవరత్నాల ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేశారని కనిగిరి వైసీపి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో గల 19వ వార్డు నందు వైసీపి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీల అభివృద్ధికి దన్నుగా నిలిచారని చెప్పారు. జగనన్న సంక్షేమ పాలన గురించి వివరిస్తూ మే 13వ తేది జరగబోవు ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు ఫ్యాను గుర్తుపై వేసి, వేయించి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను (దద్దాల నారాయణ యాదవ్ )ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, జడ్పిటీసిలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు దేవకీ రాజీవ్, దేవకీ సత్యవతి, వాసవి సత్రముల అధ్యక్షు లు దేవకీ వెంకటేశ్వర్లు, వైసీపి నాయ కు లు కాసింసా, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, పెరుగు మురళీ కృష్ణ, సిరుపా గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ రసూల్, ఎమ్.కృష్ణారెడ్డి, బి.పిచ్చిరెడ్డి, మాలకొండారెడ్డి పాల్గొన్నారు.

## గొట్టిపాటి లక్ష్మిను కలిసిన రజక సాధికార రాష్ట్ర కన్వీనర్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ను రజక సాధికార రాష్ట్ర కన్వీనర్ గుర్రపూసల రామకృష్ణ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు అభినందించారు. వీరి వెంట చాత్రాద శ్రీ వైష్ణవ సాధికార కమిటీ స్టేట్ మెంబర్ టీ.లక్ష్మి నారాయణ బాబు, టీడీపీ రజక సాధికార కమిటీ దర్శి నియో జవ ర్గ కన్వీనర్ పూరిమెట్ల యల్లయ్య ఉన్నారు.

## చెన్నుపల్లిలో భారీ అగ్ని ప్రమాదం



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నుపల్లిలో భారీ అగ్ని ప్రమాదం, నాలుగు పూరి గుడిసెలు, రేకుల షెడ్డు మంటలకు కాలిపోయాయి. ఈ మంటలకు గల కారణం ఎండ తీవ్రత వలన ఇంటి ఆవరణలో వున్న ద్విచక్ర వాహనం బ్యాటరీ తీగలు అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఈ ఘటన చోటుచేసుకుంది అని చెన్నుపల్లి గ్రామస్థులు తెలిపారు. అలాగే మంటలను అదుపు చేసేందుకు గ్రామస్తులు శ్రమించిన అప్పటికి చేజారిపోయినట్టు, కొన్ని క్షణాల్లోనే ఒక పూరి గుడిపై నుండి మరో పూరి గుడిసెలకు మంటలు అంటుకోవ డంతో చైన్నుపల్లి గ్రామస్తులు భయబ్రాంతులకు గురైనా రు. వెంటనే తేరుకొని అక్కడ ఉన్న సామగ్రితో నీళ్లతో మంటలను అదుపు చేసిన పూరి గుడిసెలు కాలిబు డిదయినాయి. గ్రామస్థులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగా కంభం నుండి హుటాహుటిన ఫైర్ సిబ్బంది వచ్చే సరికి జరగాలిసినదంతా జరిగిపోయింది. మంటల్లో గుడి సెలులోని వంట సామగ్రి, వస్తువులు, బట్టలు అంతా కాలి బుడిదైనాయి. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని గ్రామస్థులు తెలిపారు. ప్రభుత్వం వాళ్ళు మామీద దయ ఉంచి మమ్మల్ని ఆదుకోవల్సిందిగా స్థానిక ప్రజలు తెలిపారు.

# రాయపాటి జగదీష్‌కి ముస్లిం సంఘాల నేతలు మద్దతు



ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యార్థి యువజన సంఘాల ఉద్యమ నేత ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి రాయపాటి జగదీష్ సంపూర్ణ మద్దతు తెలియజేసిన ముస్లిం హక్కుల పరిరక్షణ వేదిక రాజకీయాల్లో మార్పు రావాలని సామాన్యులు కూడా పార్లమెంట్లో అడుగు పెట్టాలని ప్రజల సమస్యలు ప్రజల్లో తిరిగే వాళ్ళకి అవగాహన ఉంటుందని విద్యార్థి యువజన సంఘాల సమైక్యాంధ్ర ఉద్యమ నేత ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక నాయకులు ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి రాయపాటి జగదీష్ ప్రజలందరికీ అందుబాటులో ఉండి ముస్లిం హక్కుల కోసం మద్దతు తెలియజేశారు. సిఎఎ ఎన్ఆర్‌సి మరి ఎన్నో ఉద్యమాలకు మద్దతుగా ఉన్నారని రాయపాటి జగదీష్‌కి ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి, ముస్లిం సమాజం మద్దతుగా ఉంటదని షేక్ కరిముల్లా, ముస్లిం హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ కవి పఠాన్ కరిముల్లా కాజా ఆశిక్ రియాజ్ రాయపాటి జగదీష్ మాట్లాడుతూ సిఏఏకి నిరసన కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నుంచి మద్దతు తెలిపారని రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలలో పాల్గొనాలని ప్రకాశం జిల్లాలో ఎంతోమంది ముస్లిం మైనార్టీలు మతాలకు అతీతంగా అందరితో కలిసి మెలిసి ఉంటారని పార్లమెంట్ ఒంగోలు పార్లమెంట్గా సభ్యులుగా ఉండి పార్లమెంట్లో ముస్లిం హక్కుల గురించి మాట్లాడలేకపోయారని ఒకసారి ముస్లిం సమాజం ఆలోచించాలని సార్వత్రిక ఎన్నికల్లో సామాన్యుడిగా విద్యార్థి సంఘాల ఉద్యమ నేతగా రాయపాటి జగదీష్‌కి అండగా ఉండాలని మీరు ఓట్లు వేసి గెలిపించినోళ్లు పార్లమెంట్లో మీకోసం మాట్లాడలేకపోయారని రాజకీయ పార్టీలకు స్వార్థ ప్రయోజనాలు తప్ప ప్రజల సమస్యలు పట్టవని రాయపాటి జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కార్తీక్, నగర విద్యార్థి జెఎసి అధ్యక్షులు శ్రీకృష్ణ, సూర్య, కబాలి, రంగా తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఖర్చుపై పూర్తి స్థాయిలో పరిశీలన: ఆర్‌డిఓ జివి సుబ్బారెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: శనివారం నాడు ఒంగోలు ఆర్‌డిఓ కార్యాలయంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల మీద ఒంగోలు ఆర్‌డిఓ ఆధ్వర్యంలో పొలిటికల్ పార్టీల సమక్షంలో మీటింగ్ ఏర్పాటు చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్‌డిఓ జివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ అభ్యర్థుల ఖర్చు పార్టీ ఖర్చులమీద రోజువారి పరిశీలన ఒంగోలు నియోజకవర్గంలో అధికారులు పరిశీలన చేస్తారు, పార్లమెంట్ ఒక టీమ్, అసెంబ్లీ ఒక టీమ్ ఏర్పాటు చెయ్యటం జరుగుతుంది. అలానే రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్‌కు సంబందించిన అన్ని ఏర్పాట్లు కొరకు అధికారులు పూర్తి స్థాయిలో పనిచేస్తున్నారని తెలిపారు. అలానే పోలీస్ యంత్రాంగం తనిఖీలు చేస్తున్నారని, నియోజకవర్గం రాజకీయ పార్టీల వారు సువిధా పోర్టల్ ద్వారా పెట్టిన అనుమతులు కోసం పెట్టిన అర్జీలను పరిశీలించి వెంటనే అనుమతులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ప్రయివేట్ వ్యక్తులు, రాజకీయ పార్టీల వారు తమ అవసరాల కోసం 50 వేల కంటే ఎక్కువ తీసుకుని పొయ్యేటప్పుడు వాటికీ సంబందించిన కాగితాలు అధికారులకు చూపించాలి కోరారు. నియోజకవర్గంలో 16 తేదిన కోడ్ వచ్చిన దగ్గర నుండి నగరంలోని ఫ్లెక్సీలు తొలిగించామని అలానే విగ్రహాలకు ముసుగులు వేశామని, క్రింది స్థాయి సిబ్బంది దీనిమీద ద్రుష్టి పెట్టారని ప్రతి రోజు పరిశీలన చేస్తున్నారని తెలిపారు. సువిధ పోర్టల్ ద్వారా కంప్లిట్ వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్నామని, పోలింగ్ రోజు ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, తాగునిరు, షామియానాలు, వెబ్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఓటరు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్చాగా ఓటు వేసుకునేలా ఏర్పాట్లు జరుతున్నాయని, కనుక రాజకీయ పార్టీల వారు అధికారులకు సహాయ సహకారాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ జాశ్వట్ రావు, ఉప కమిషనర్ రవీంద్ర ఏటి చిన్ని కృష్ణ, ఇడియం శ్రీకాంత్, డిటి కట్టా శ్రీదేవి, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు వైసీపీ జిల్లా పార్టీ రీప్రజెంటీటివ్ దామరాజు క్రాంతికుమార్, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ రసూల్, టీడీపీ అనిల్, బీజేపీ, బసినేపల్లి రాజశేఖర్, సిపిఐ.చౌదరి, సిపిఎం రమేష్, బిఎస్పీ యర్రయ్యవ్య పరిశీలకులు, అధికారులు పాల్గొన్నారు.



## టిడిపిలో చేరిన పలు బీసీ కుటుంబాలు

కందుకూరు,మేజర్‌న్యూస్: గుడ్లూరు మండలం మోచర్ల పంచాయతి లోని తెట్టు గ్రామానికి చెందిన బిసి కుటుంబాల వారు భారీగా గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దసాని శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైసీపీ పార్టీకి రాజీనామా చేసి, కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. రాబోయే ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావు విజయానికి అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని వారందరూ తెలిపారు. గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కృష్ణ నాయకులు యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, కుందుర్తి రాంబాబు, తాళ్లపాలెం బాలకృష్ణ, దారా వెంకట్రావు, చిత్తారి మల్లికార్జున మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన ఇంటూరి నాగేశ్వరరావు





కందుకూరు, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వింజమూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును కందుకూరు అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కలిశారు. కార్యక్రమం అనంతరం చంద్ర బాబును నెల్లూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కందుకూరు అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, కావలి ఉదయగిరి అభ్యర్థులు కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్ ఘనంగా వీడ్కోలు పలికారు.

## టిడిపిలో చేరిన న్యాయవాది రాజేంద్రప్రసాద్

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 32 వార్డుకు చెందిన న్యాయవాది ఉప్పుటూరి రాజేంద్రప్రసాద్ వైసీపీ పార్టీకి రాజీనామా చేసి కందుకూరు



నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. రాబోయే ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావు విజయానికి కృషి చేస్తానని రాజేంద్రప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నాయకులు ఉన్నం వీరాస్వామి, గుర్రం మాల్యాద్రి, ముువ్వా మల్లికార్జున తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టిడిపిలోకి 150 కుటుంబాలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో బేస్తవారిపేట మండలం,



జేసీ అగ్రహారం మరియు మల్లాపురం గ్రామాలకు చెందిన 150 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీల ఉమ్మడి అభ్యర్థి అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.








ఒంగోలు నగరంలోని 47వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న దామచర్ల నాగసత్యలత



## 32వ డివిజన్‌లో 150 మంది తెదేపాలో చేరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని 32వ డివిజన్ (గద్దలగుంట ) నందు డివిజన్ కు చెందిన వైసీపీ నాయకులు దండే భాస్కర్ ,అడుసుమల్లి శ్రీనివాసరావు, కోట మల్లిఖార్జునరావు, మంచికలపాటి సాయి, కొప్పోలు శ్రీమన్నారాయణ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ మరియు జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరడం జరిగినది. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు మరియు అనుచరులు సుమారుగా 150 మందికీ జనార్ధన్ కండవాలు కప్పి స్వాగతం పలకడం జరిగినది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అధ్యక్షులు అరిగా శంకర్, కొఠారి నాగేశ్వరావు,గార్లపాటి శ్రీనివాసరావు,తోటకూర రంగారావు, నాగిశెట్టి బ్రహ్మయ్య, బండారు మదన్, గాజుల శ్రీను, చలంశెట్టి అశోక్, కోట రాంబాబు, పసుపులేటి సునీతా,డివిజన్ నాయకులు మరియు టీడీపీ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నడం జరిగినది.

## సూపర్ సిక్స్ పథకాలతో టిడిపి విక్టరీ తథ్యం

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో రానున్న ఎన్నికల్లో టిడిపి విక్టరీ



సాధించడం తథ్యమని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని పలు ప్రాంతాలలో సూపర్ సెక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపిని ఆదరించి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బొల్లా నరసింహారావు, యారవ శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, యిర్రి కోటిరెడ్డి, సయ్యద్ అమీర్ బాబు, షేక్. గౌస్ బాషా, మన్నం రమణయ్య, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు) మద్దిశెట్టి రమాదేవి, సాంబయ్య, మోబినా మౌలాలి, సందాని, రహీముల్లా, సునీల్, తదితరులు పాల్గొన్నారు.



## పేస్‌లో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ శనివారం నాడు సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు హైదరాబాద్‌కు సంబంధించిన ప్రముఖ సంస్థ రాస్టార్ ఇంజనీర్స్ కంపెనీ వారు ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం జరిగినది. ఈ ప్రాంగణ ఎంపికలో మొదటిగా హాజరైన విద్యార్థులకు ఆటో క్యాడ్ కాన్సెప్ట్ మీద ఆన్లైన్ టెస్ట్, ముఖాముఖి ఇంటర్వ్యూస్ కండక్ట్ చేసి నలుగురిని సెలెక్ట్ చేయడం జరిగినది. సెలెక్ట్ అయిన విద్యార్థులకు 2.9 ఎల్‌పిఏ వార్షిక వేతనం ఇవ్వటం జరుగుతుందని కంపెనీ మేనేజ్మెంట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సాఫ్ట్వేర్ కంపెనీస్‌తో పాటు కోరు కంపెనీస్‌లో కూడా ప్లేస్మెంట్స్ కల్పించడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. అలాగే సెలెక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే.రూపా అక్కేష్, సివిల్ విభాగాధిపతి డాక్టర్ గోపు గణేష్ నాయుడు, వివిధ అధ్యాపకులు సెలెక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు.

## వైసీపీ నుండి టిడిపిలోకి చేరిక

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: అధికార వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. ఒమ్మేవరం గ్రామంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన 30 కుటుంబాలకు చెందిన వైసిపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బియన్ విజయ్ కుమార్, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ బిఎన్ విజయకుమార్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపాలనలో ప్రజలు విసుకు చెందారన్నారు మాటలలో తప్ప చేతల్లో అభివృద్ధి శూన్యమన్నారు. తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలంతా తెలుగుదేశం పార్టీ వైపే చూస్తున్నారన్నారు ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి అధికారం కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. త్వరలోనే కూటమి పార్టీ అధికారం చేపట్టడం



తథ్యమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి సురేష్, గ్రామ సర్పంచ్ పాలపర్తి బాలకోటి, తదితరులు పాల్గొన్నారు.

# సిఏఏ అమలు దేశానికి అత్యంత ప్రమాదకరం





**మోడీ మత దురహంకార విధానాన్ని దేశ ప్రజలంతా ఖండించాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

**ఒంగోలులో వామపక్ష, లౌకిక పార్టీలు నిరసన ప్రదర్శన**

ఒంగోలు, మేజర్‌న్యూస్ :మోడీ మత దురహంకార విధానాన్ని ఖండించండి ఒంగోలులో వామపక్ష లౌకిక పార్టీల నిరసన ప్రదర్శన పౌరసత్వ సవరణ చట్టం అమలు దేశానికి అత్యంత ప్రమాదకరమని, మోడీ మత దురహంకార విధానాన్ని దేశ ప్రజలందరూ ముక్త కంఠంతో ఖండించాలన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రాజ్యాంగ స్ఫూర్తికి తిలోదకాలిచ్చి బిజెపి ప్రభుత్వం సిఏఏ వంటి నిరంకుశ చట్టాన్ని చేయటాన్ని వ్యతిరేకిస్తూ ఒంగోలులో వామపక్ష, లౌకిక పార్టీలు ఆధ్వర్యంలో శనివారం నిరసన ప్రదర్శన చేపట్టాయి. ఒంగోలు పాత మార్కెట్ సెంటర్‌లోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పూలమాల వేసి నివాళి అర్పించారు. అక్కడి నుంచి ప్రారంభమైన ప్రదర్శన ఒంగోలు కలెక్టరేట్ వరకు సాగింది అనంతరం జరిగిన కార్యక్ర మానికి సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ అత్యంత ప్రమాదకరమైన పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేయాలని, ఎన్నికల షెడ్యూల్ ఇచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం నిబంధనల పేరుతో మైనార్టీలు, భారతదేశ పౌరులను వేధించటానికి కంట్రపూరిత వైఖరితో వ్యవహరిస్తుందన్నారు. దేశంలో 2014 ముందు పక్క దేశాల వచ్చిన ముస్లింలు, హిందువులు, బుద్ధులు, క్రిస్టియన్స్ ఎవరికైనా సరే ఒకటే నిబంధన ఉండాలి తప్ప ముస్లింలకు పౌరసత్వం ఇవ్వమని చెప్పటం సరికాదన్నారు. దేశంలోని ముస్లింలు కూడా ఏ దేశస్తులో నిరూపించుకునే తరువాతే పౌరసత్వం ఖరారు చేస్తామంటే రెండో తరగతి పౌరులుగా ఎలాంటి బతకాల్సిన పరిస్థితి వారికి వస్తుందన్నారు. ఇది పాకిస్తాన్ కాదని, భారతదేశమని, పాకిస్తాన్లో మత రాజ్యంగా మారుస్తామని చూస్తు ఊరుకోమన్నారు. లౌకిక రాజ్యమని అందరికి మత స్వేచ్ఛ ఉందన్నారు. అన్ని మతాలను సమానంగా రాజ్యాంగం గౌరవిస్తుందన్నారు. దేశం నుంచి అమెరికా లక్షలాది మంది వెళుతున్నారని, దేశం నుంచి వచ్చిన క్రైస్తవులకు మాత్రమే పౌరసత్వం ఇస్తామని, మిగిలిన వారికి ఇవ్వమని చెబితే ఎలా ఉంటుందో.. మోడీ ప్రభుత్వం చేస్తున్న విధానం ఆవిధంగా ఉందన్నారు. మోడీ దురంకార విధానాన్ని అందరూ ఖండించాలన్నారు. రాష్ట్రంలోని అధికార పార్టీ వైసిపి ప్రతిపక్ర టిడిపి సిఏఏకు అనుకూలంగా ఓట్లు వేసి ఇప్పుడు ముస్లింల హక్కులు కాపాడుతామని హామీలు గుప్పిస్తున్నారన్నారు. సిఏఏ రద్దుకు టిడిపి వైసిపి వారి విధానాన్నిస్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో మతతత్వ బిజెపిని ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.కొత్త ఇండియా కూటమి సీఏఏకు వ్యతిరేకంగా బిల్లు పెడుతామని బలపరుస్తారో, వ్యతిరేకిస్తారో వైసిపి, టిడిపి వారి వైఖరిని చేయాలన్నారు. లౌకిక పార్టీలని చెప్పుకుంటూ ఒక పార్టీ బిజెపితో కలిసిందని, మరో పార్టీ లొంగిపోయిందన్నారు. పొత్తులు తొత్తులుగా మారిన వీరు ముస్లిం హక్కులు ఎలా పరిరక్షిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. సిఏఏ రద్దుకు తాము అంగీకా వైసిపి, టిడిపి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య మాట్లాడుతూ 2012 సిఏఏను దేశవ్యాప్తంగా వ్యతిరేకించటంతో మూలన పెట్టి ఎన్నికలలో లబ్ది పొందేందుకు తెరపైకి తెచ్చారన్నారు. 1950ను పౌరసత్వ చట్టానికి అనేక సవరణలు చేశారని, ప్రస్తుత చట్టంలో ముస్లింతో పాటు ఇతర మైనార్టీ వర్గాలకు అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని వైసిపి, టిడిపిలు సిఏఏకు అనుకూలంగా ఓటు వేసి ముస్లింల హక్కులు కాపాడుతామని దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఇప్పటికైనా సిఏఏ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సిఏఏ అమలుతో దేశంలో ముస్లిం, మైనార్టీలు తాము దేశ పౌరులమని నిరూపించుకోవాలన్నారు. బిజెపి హిందువుల ఓట్లు సంపాదించటమే లక్ష్యంగా అమలు చేయనున్న సిఏఏను అందరూ వ్యతిరేకించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి హనీస్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకురాలు ఎస్ లలిత కుమారి, సిపిఎం జిల్లా నాయకులు జాలా అంజయ్య, వైసిద్ధయ్య, జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, ఎసికె మాబు, కంఠణాల అంజనేయులు, కెరమాదేవి. ఎ.బాల కోటయ్య, బి. రఘురామ్, సిహెచ్ వినోద్, కెఎఫ్ బాబు, ఎస్టి హుస్సేన్, సిపిఐ నాయకులు ఉప్పుటూరి ప్రకాశ రావు, ఎ.సర్దార్, సివిఆర్ చౌదరి, కరవది సుబ్బారావు, వీరారెడ్డి, ఆర్. లక్ష్మి, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు సాగర్, ఎల్.రాజశేఖర్, కాంగ్రె పార్టీ నాయకులు యు.మల్లికార్జునరావు, ఎసికె రసూల్, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జిల్లా నాయకులు సేక కరిముల్లా, సయ్యద్ ఇస్మాయిల్, ఆసిస్, జోస్, ఖాజా రియాజ్, ముస్లిం సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు మహ్మద్ రఫీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు: ఎసికె ఖాదర్ బాషా, ముస్లిం సంఘాల నాయకులు వాసుపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దామచర్లను కలిసిన టిడిపి నాయకులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్ : టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు టిడిపి అభ్యర్థి దామచర్ల జనార్ధన్, దర్శి టిడిపి అభ్యర్థి గొట్టిపాటి డాక్టర్ లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ను మండల టిడిపి నాయకులు కలిశారు. మాజీ యంపిపి మందలపు వెంకటరావు, రావెళ్ళ నరసయ్య, మున్నంగి మురళి, థామస్, గిరి మర్యాద పూర్వకంగా కలిశారు.ప్రస్తుత రాజకీయాలు పై చర్చించారు. అనంతరం జనార్దన్,లలిత్ సాగర్ ను పూల మాల శాలువా తో ఘనంగా సన్మానించార్ణు

## రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

**సంక్షేమ, అభివృద్ధి వైకాపాతోనే సాధ్యం**

**వైకాపా కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి**



ముండ్లమూరు మేజర్ న్యూస్ :రాష్ట్ర అభివృద్ధి జగనన్న తోనే సాధ్యం అని దర్శి వైకాపా అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. ముండ్లమూరులో శనివారం వైకాపా కార్యాలయంను జడ్.పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఆమె తనయుడు దర్శి వై.సి.పి అభ్యర్థి ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి వైకాపా తోనే సాధ్యం అన్నారు. జడ్.పి చైర్మన్ వెంకాయమ్మ మాట్లాడుతూ మహిళాలు ఆర్థికంగా ఏదేగెందుకు జగన్ మోహన్ రెడ్డి పలు పథకాలు ను ప్రవేశ పెట్టారని అన్నారు. మహిళలకు సముచిత స్థానంను వైకాపా కల్పించిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## పోస్టల్ బ్యాలెట్ విధానంపై అవగాహన పెంచుకోవాలి

**ఆర్వోలు, ఏఆర్వోల వర్క్ షాప్‌లో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: పోస్టల్ బ్యాలెట్ విధానంపై అవగాహన కలిగి ఉండడం ద్వారా ఈ ప్రక్రియను ఎలాంటి సమస్యలు కలుగకుండా నిర్వహించవచ్చని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాలను ఈ విధులలో పాల్గొనే సిబ్బంది ఎలాంటి ఉల్లంఘనలు లేకుండా అనుసరించడమే ఇందుకు ఏకైక మార్గమని అన్నారు. ఈ దిశగా అన్ని నియోజకవర్గాల ఆర్.ఓ.లు, ఏ.ఆర్.ఓలకు శనివారం కలెక్టరేట్లోని స్పందన హాలులో ప్రత్యేకంగా నిర్వహించిన వర్క్ షాపులో ఆయన పాల్గొని ఈ ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, చేసే పొరపాట్లు, అవి చోటు చేసుకోకుండా ఏ విధంగా వ్యవహరించాలో పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వీసు ఓటర్లు, ఎన్నికల విధులలో పాల్గొనే ఓటర్లు, అత్యవసర సర్వీసులలో పాల్గొనే ఉద్యోగులు, 85 ఏళ్లు పైబడిన వారు మరియు దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునే వారు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి, సర్వీసు ఓటర్లు ఆన్లైన్లో ప్రత్యేకంగా ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి, వీటిని ఏ విధంగా పరిష్కరించాలి అనే అంశాలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో పాటించా ల్సిన నియమాలను కూడా కలెక్టర్ వివరించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ నమూనా ప్రక్రియలో స్వయంగా కలెక్టరే ఓటరుగా మారి ఓటు వేశారు. వివిధ దశలలో పోలింగ్ సిబ్బంది పాటిస్తున్న నిబంధనలను పరిశీలించారు.

కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా కూడా ఓటర్లుగా మారి పోస్టల్ బ్యాలెట్ ఓటు వేశారు. అనంతరం ఆర్.ఓ.లు, ఏ.ఆర్.ఓ.లకు ఈ వర్క్ షాపులో చెప్పిన అంశాలపై ప్రత్యేకంగా పరీక్ష కూడా నిర్వహించి వారి అవగాహన స్థాయిని కలెక్టర్ పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన పెంచుకుని తమ పరిధిలోని పోస్టల్ బ్యాలెట్ టీమ్స్కు కూడా అవగాహన కల్పించాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఆర్. శ్రీలత, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ ఆఫీసర్ విశ్వేశ్వరరావు, పాల్గొన్నారు.

## ఐదేళ్ళ జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

**చంద్రన్నతోనే రాష్ట్రం ప్రగతి పథం సాధ్యం**

**మీడియాతో తెలుగు మహిళా ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షురాలు రావుల పద్మ**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఐదేళ్ళ జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వ నాశనం అయ్యిందని తెలుగు మహిళా ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షురాలు రావుల పద్మ ధ్వజమెత్తారు. మళ్లీ చంద్రన్న పాలన వస్తేనే రాష్ట్రం ప్రగతి పదంలో ప్రయణిస్తుందని అన్నారు. శనివారం ఒంగోలులో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జగన్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు. జగన్ పాలనలో ప్రజలెవ్వరూ సంతోషంగా లేరన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి సంపూర్ణంగా అమలు చేయాలని వివరించారు. గంజాయి, డ్రగ్స్‌రవాణా రాష్ట్రంగా ఏపి మిగిలిపోయిందన్నారు. ప్రతీ పథకంలో అవినీతి జరిగిందన్నారు. మహిళలకు, దళితులకు రక్షణ లేకుండాపోయందన్నారు. మళ్లీ రాష్ట్రానికి మంచి రోజులు రావాలంటే తిరిగి చంద్రన్న పాలన రావాలన్నారు. ప్రజలు కూడా ఆలోచించి చంద్రన్నకు పట్టం కట్టాలని కోరారు.

ఈ సమావేశంలోతెలుగు మహిళలు బీరం అరుణారెడ్డి, ఆర్ల వెంకట రత్నం, నాలం నరసమ్మ, టి.అనంతమ్మ, పసుపులేటి సునీతా, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వి హెచ్ పి భక్తి గీతాలపన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పాత బస్టాం డ్ సెంటర్ నందు వెంకటేశ్వరస్వామి గుడిలో విశ్వహిం దూ పరిషత్ సత్సంగ మహిళా ప్రముఖ్ బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో గోవిందనామాలు, వెంకటేశ్వరస్వామి పాటలు పాడటం జరిగింది. హిందువులు ఎలా ఉండాలి పెద్దవాలను ఎలా చూసుకోవాలి అనే విషయాలపై రజని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి కార్యవర్గ సభ్యులు, ఆలయ కమిటీ పాల్గొన్నారు.

## నేడు ఈస్టర్ పండుగ .. ఒంగోలులో ముస్తాబైన చర్చీలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఒంగోలులోని దైవ మందిరాలు ముస్తాబైయ్యాయి. యేసు క్రీస్తు పునరుద్ధారణకు సూచికగా నగరంలోని పలు చోట్ల మరణం నుండి లేచిన క్రీస్తు ప్రత్యేక విద్యుత్ అలంకరణ ప్రతిమలను ఏర్పాటు చేశారు. ఏసుక్రీస్తు పునరుత్థాన సందర్భాన్ని గుర్తు చేస్తూ ఒంగోలు తూర్పు క్రిస్టియన్ పాలెం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తూర్పు సీన్ పాలెం వద్ద ఏర్పాటు చేసిన మరణము నుంచి లేచిన క్రీస్తు ప్రత్యేక విద్యుత్ అలంకరణ ఈ కార్యక్రమాన్ని ఈసీవైఏ ప్రెసిడెంట్ తేళ జగదీష్, తేళ విజ్జి బాబు, కిరణ్ కుమార్, నెహన్య, హనీ, పాటిబండ్ల రాజేష్ ఏర్పాటుచేశారు.

## అశోక్‌రెడ్డిని మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి

◆రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించండి

◆2వ రోజు ఎన్నికల ప్రచారంలో ముత్తుముల సతీమణి పుష్పలీల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో టీడీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ వారి సతీమణి పుష్పలీల 2వ రోజు నల్లబండబజారు, 17వ వార్డులోని చిన్న మసీద్ రోడ్, ఇరిగేషన్ కాలువ లైన్, సెయింట్ పాల్స్ వీధుల్లో ఇంటింటికి తిరిగి రాబోయే ఎన్నికల్లో అశోక్ రెడ్డిని సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మీకు ఏ సమస్య వచ్చిన గిద్దలూరు పట్టణంలోనే ఎల్లవేళలా అందుబాటులో ఉంటాడని, ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటమే వారి లక్ష్యమని, మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గం నుండి అశోక్ రెడ్డిని గెలిపించాలని, ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# మీటర్ రీడర్లకు ఎస్క్రో అకౌంట్ ద్వారా జీతాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యుత్ సంస్థల పని చేస్తున్న మీటర్ రీడర్స్ జనరల్ బాడీ సమావేశం ఏఐటియుసి నల్లూరి అంజయ్య మెమోరియల్ హాల్లో ఏఐటియుసి ఆఫీసులో జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మీటర్ రైడర్స్ గౌరవాధ్యక్షులు మిర్యాల బాల కాశి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హజరత్ వలి, అధ్యక్షులు ఎల్.రామకృష్ణ, కోశాధికారి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిరియాల బాల కాశి మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో సుమారుగా 3500 మంది మీటర్ రీడర్ల సంస్థలను నమ్ముకొని సుమారు 20 సంవత్సరముల నుండి పనిచేస్తున్నారు. వీరందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని నేరుగా వేతనాలు ఇవ్వాలని కుదించిన పని దినాలను పెంచాలని, నాలుగు సంవత్సరాలుగా చేస్తున్న పోరాటాల నేపథ్యంలో యాజమాన్యం కొన్ని సమస్యలు పరిష్కరానికి ముందుకు వచ్చి మీటర్ రీడర్ల కు ఎస్క్రో అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించాలని ఎనర్జీ సెక్రటరీ ఇచ్చిన ఉత్తర్వులను క్రింది స్థాయి అధికారులు, కాంట్రాక్టర్లు అమలు కాకుండా చేస్తున్నారని తెలిపారు. మీటర్ రీడర్స్‌కు మీటర్ రీడర్ల ఎస్క్రో అకౌంట్ ద్వారా జీతాలు తక్షణమే అమలు చేయాలని లేని యెడల పెద్ద ఎత్తున పోరాటాలకు చేస్తామని యాజమాన్యంకు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సవరణలోనే భాగంగా స్మార్ట్ మీటర్లు రావడంలో మీటర్ రీడర్లు ఉపాధి పోయే పరిస్థితి వచ్చిందని అన్నారు. విద్యుత్ రంగాన్ని నరేంద్ర మోడీ బడ కార్పొరేట్ సంస్థ అయినా ఆదానికి అప్పజెప్పడానికే విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చారని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఆడిచ్చినట్టు ఆడకుండా మీటర్ రీడర్స్ డర్స్ అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి హజరత్ వలి మాట్లాడుతూ విద్యుత్ సంస్థకు ఆదా యాన్ని తీసుకొచ్చే మీటర్ రీడర్ల జీవితాలు అంధకారంలో ఉన్నాయని కష్టపడిన శ్రమకు తగిన ఫలితం మీటర్ రీడర్లకు అందకుండా కాంట్రాక్టర్లు దిగుమంగుతున్నారని నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిన నేపథ్యంలో మీటర్ రీడర్స్ పెంపుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అధ్యక్షులు ఎల్.రామకృష్ణ మాట్లాడుతూ మీటర్ రీడర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపిస్తామని వేతనాలను ఎస్కో అకౌంట్ ద్వారా నేరుగా ఇస్తామని, పని దినాలు 12 రోజులకు పెంచిన ఉత్తర్వులు అంగీకరించిన ఈ మూడు అంశాలను అమలు చేయాలని కోరారు. అదేవిధంగా పీస్ రేటును పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రకాశం జిల్లా మీటర్ రీడర్స్ నూత న కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది కమిటీలో అధ్యక్షులుగా రత్నరాజు. ప్రధాన కార్యద ర్శిగా కుంచాల సిద్దయ్య.. కోశాధికారి. మహమ్మద్ సాజిద్ ను ఎన్నుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో రత్న, నాగార్జున, సారధి,ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్స్ అధ్యక్షులు రామకృష్ణ,జనరల్ సెక్రటరీ హజరత్ వలి, ట్రెజరర్ రమేష్, రాజు, పవన్ కుమార్, సుబ్రహ్మణ్యం, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాలినేని మాధవి చౌదరి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బాలినేని మాధవి చౌదరి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని సంతనూతల మాడు మాజీ శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ అన్నారు. ఒంగోలు బైపాస్ రోడ్‌లో బాలినేని మాధవి చౌదరి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన సర్వీస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని చీమకుర్తి మండలం దేవరపాలెంగ్రామ వికలాంగుడు మంద చిన్న రామస్వామికి 1,40,000 విలువచేసే కృత్రిమ అవయవాన్ని, శివమ్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్న శివం పౌండేషన్ వ్యవస్థ గొల్లపూడి శ్రీహరికి లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలినేని మాధవి చౌదరి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలు తాను చూశానని, ఎంతమంది పేదలకు పేద విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శినల్లూరి కృష్ణారావు, అధ్యక్షులు బాలినేని సాంబశివరావు, ట్రెజరర్ బాలినేని సీతాదేవి,కాకతీయ సేవా సమితి కార్యదర్శి బత్తినేని సుబ్బారావు, ట్రెజరర్ గుడిపూడి సుబ్బారావు, ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, గొట్టిపాటి రాఘవరావు,గొల్లపూడి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నేత ఇర్షాద్‌కు రాజకీయ నేతలు ఘన నివాళి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పట్టణంకు చెందిన జనసేన నాయకుడు ఎస్.కె ఇర్షాద్(31) గుండె పోటుతో మృతి చెందారు. ఇర్శాద్ మృతి వార్తతెలిసిన వెంటనే పలు పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ముస్లిం సోదరులు శనివారం ఉదయము ఇర్షాద్ పార్టీవ దేహాన్ని సందర్శించి పూలమాలలో వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ ర్శాద్ ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటిస్తూ ఈ ర్శాద్ మృతికి సంతాపం తెలియపరిచారు. సంతాపం తెలిపిన వారిలో దర్శి వైకాపా అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి మాడపాకుల రమేష్ బాబు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు, ఏఐటియుసి దర్శి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కోటంశెట్టి హనుమంతరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాచపూడి కరుణానిధి, జనసేన పార్టీ జిల్లా నాయకులు వరుకూటినాగరాజు, ఏనుముల వెంకటసుబ్బయ్య, జనసేన పార్టీ నాయకులు ఉన్నారు.

# జగన్ బటన్ నొక్కుడుతో లబ్ధి పొందింది అన్ని పార్టీల్లోని అగ్రకులాలే

- 2.7 లక్షల కోట్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లకు ఒక్క రూపాయి ఇవ్వలేదు
- దళిత నేత నీలం నాగేంద్ర ఆగ్రహం



ఒంగోలు, మేజర్‌న్యూస్: 58 నెలల జగన్ పాలనలో అత్యధికంగా లబ్ధి పొందింది అన్ని పార్టీల్లోని అగ్రకులాలేనని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. శని వారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, గ్రామాల వారీ, కులాల వారీ, వ్యవసాయ, వ్యవసాయ పథకాలకు జగన్ ప్రభుత్వ ఆర్థిక సాయపు వివరాలను శ్వేతపత్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2.7 లక్షల కోట్ల రూపాయల్ని 93 శాతం ప్రజల అకౌంట్లోకి వేసామని నంద్యాల సభలో ప్రకటించిన జగన్, ఆంధ్రప్రదేశ్లో 93 శాతం పేదలున్నారని అంగీకరించటం సిగ్గుచేటు అన్నారు. 'నవరత్నాలు' పేరుతో ప్రజల ఖాతాల్లో డబ్బులు పడేలా జగన్ నొక్కింది బటన్ కాదని, స్వయం ఉపాధి పథకాల పీక అన్నారు. సబ్సిడీ రుణాలను నిరాకరించి ఎస్సీ, ఎస్టీ, బీసీలను వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆర్థికంగా అణిచివేశారన్నారు. రైతుల పేరుతో భూస్వాములకు, పారిశ్రామికవేత్తలకు జగన్ మేలు చేసారన్నారు. పేదల పక్షాన పోరాడుతున్నానని జగన్ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలు అన్నారు. వేల కోట్ల రూపాయల ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించి అగ్ర కులాల సంక్షేమానికి జగన్ ఖర్చు చేశారని నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో అసమానతలు పోయేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ పథకాలను, రిజర్వేషన్లను ఇవ్వాలని బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక పేదల పేరుతో, రైతుల పేరుతో అగ్రకులాలకు మేలు చేశారన్నారు. జగన్ పాలనలో అగ్రకులాలకు - ఎస్సీ ఎస్టీ బీసీలకు మధ్య అసమానతలు మరింత పెరిగాయన్నారు. వైఎస్ జగన్ దృష్టిలో 10 ఎకరాల మెట్ట లేదా 5 ఎకరాల మాగాణి ఉన్న అగ్రకుల రైతులు కూడా పేదలన్నారు. 10 ఎకరాల అగ్రకుల రైతుకి నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో మర్యాదతో పాటు, అమ్మ ఒడి, రైతు భరోసా వస్తున్నదని, 300 యూనిట్ల కరెంటు కాలిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన ఇవ్వరన్నారు. వైయస్ జమానాలో మగ్గం వేసే మాలలు, చెప్పులు కుట్టే మాదిగలు, చేపలు పట్టే మత్స్యకారులు, యానాదులు, బట్టలు ఉతికే రజకులు, క్షవరం చేసే నాయి బ్రాహ్మణులు, కల్లు గీసే గౌడలతో పాటు, 10 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్న అగ్రకుల రైతు కూడా పేదోడేనని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, తరువాత వచ్చిన ప్రభుత్వాలు కూడా కొనసాగించడం వల్ల, అగ్రకులాల ప్రజలు తమ ఆస్తుల్ని కాపాడుకుని అభివృద్ధి చెందారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆస్తులు మాత్రం ఆరు గదుల ఇంటి స్థలానికే పరిమితమయ్యాయని నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఆటో తోలితే వాహన మిత్ర కింద ఏడాదికి 10 వేలు ఇస్తున్నారని, కొత్త ఆటో కొనుక్కోటానికి 1 రూపాయి కూడా ఇవ్వటం లేదన్నారు. జగన్ పాలనలో కూలి - కూలీగానే ఉండాలని, యజమానిగా ఉండేందుకు ప్రోత్సాహం లేదన్నారు. జగన్ ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎన్.ఎస్.సి. ఎఫ్.డీ.సి, ఎన్.ఎస్.కె.ఎఫ్.డీ.సి, ఎన్.బి.సి.ఎఫ్.డీ.సి, వంటి సబ్సిడీ రుణాలు కూడా ఆగిపోయాయన్నారు. ఉపాధి అవకాశాలను పెంచడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్పొరేషన్లను కుదవపెట్టి అప్పు తీసుకుని అగ్ర కులాలకు పంచిపెట్టిందన్నారు. ఆఖరికి ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు రిలీఫ్ కూడా జగన్ ఇవ్వటం లేదన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి తదితరులు పాల్గొన్నారు.

# 38 అక్రమ మద్యం సీసాలు స్వాధీనం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కారుమంచి గ్రామంలో చల్ల కోటేశ్వరమ్మ అక్రమంగా విక్రయిస్తున్న 38 మద్యం సీసాలను ఎస్సై ఏ.నాగేశ్వరరావు శనివారం స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కోటేశ్వరమ్మ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగేశ్వర తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఎక్కడైనా అక్రమంగా మద్యం వికరిస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయనున్నట్లు ఎస్సై నాగేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# భూమి వివాదంలో తనకు న్యాయం చేయాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: రొయ్యల చెరువుల భూముల వివాదంలో తనకు అధికారులు న్యాయం చేయాలని, తనను ఇబ్బంది పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని ఆలకూరపాడు గ్రామానికి చెందిన పమిడి చిన్న సుబ్బానాయుడు విలేకరుల సమావేశంలో తెలిపారు. శనివారం సుబ్బానాయుడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని అనంతవరం గ్రామంలో సర్వే నెంబర్ 187లో వాకా అంకిరెడ్డి దగ్గర 1999లో 1.50 సెంట్లు భూమి కొనుగోలు చేసి కొని అందులో రొయ్యల సాగు చేస్తున్నట్లు తెలిపారు. 187 సర్వే నెంబరు మొత్తం 6,54 విస్తీర్ణం భూముల్లో పమిడి చిన్న సుబ్బరాయుడు 1,50 సెంట్లు భూమి, కంజుల కృష్ణారెడ్డి 1,00, కాకుమాని జాలి రెడ్డి 0,12, పత్తిపాటి మధుసూదన్ రావు 2,92 భూమి ఉండగా అందులో జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయులుగా చేస్తున్న వాక వెంకటేశ్వర రెడ్డి 3,25, ఎకరాల భూమిని ఆన్లైన్ చేసుకున్నట్లు సుబ్బానాయుడు ఆరోపించారు. అలాగే భూమి పక్కనున్న డ్రైనేజ్ కాలవ ఆక్రమించుకుని ఉపయోగించుకున్నట్లు తెలిపారు. తన భూమికి సంబంధించి అన్ని ఆధారాలు, డాక్యుమెంట్లు ఉన్నాయని వెంకటేశ్వర రెడ్డికి ఏమీ ఆధారాలు ఏమి ఆధారాలు ఉన్నాయో తీసుకురావాలని డిమాండ్ చేశారు. వెంకటేశ్వర రెడ్డి తన స్కూలు సిబ్బందితో వచ్చి నెలరోజుల క్రితం కాలువలో పరిచిన లక్ష విలువ చేసే బండలను ధ్వంసం చేయగా, ఈ విషయమై టంగుటూరు పోలీస్ స్టేషన్ల ఫిర్యాదు చేయగా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అని తెలిపారు. భూమి వివాదంపై ఫిబ్రవరి2న జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు గ్రామ సచివాలయ సర్వేయర్ కొలతలు వేయగా ఆ సమయంలో వెంకటేశ్వర రెడ్డి సర్వేయర్‌ను అడ్డుకున్నట్లు తెలిపారు. మార్చి3, మరొకసారి స్పందన ద్వారా సర్వేకు పెట్టగా మండల సర్వేయర్ కొలతలు నిర్వహించి హద్దు రాళ్లు ఏర్పాటు చేయగా అయినా వెంకటేశ్వర్ రెడ్డి అడ్డు తగులుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి భూమి వివాదంలో తనకు న్యాయం చేయాలని పమిడి చిన్న సుబ్బరాయుడు విలేకరుల సమావేశంలో తెలిపారు.



# వైసిపి అభ్యర్థుల గెలుపుకు జడ్పీటిసి మేకల విస్తృత ప్రచారం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహారాష్ట్రలోని పూణేనగరంలో ఆదివారం నిర్వహించనున్న ఒంగోలు పార్లమెంటు వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, కనిగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమాన్ని కనిగిరి ప్రాంతానికి చెందిన పూణేలో



నివాసముంటున్న వైసీపీ అభిమానులు నాయకులు కార్యకర్తలు ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని జడ్పీటిసి మేకల శ్రీనివాసులుయాదవ్ అన్నారు. శుక్రవారం పూణే నగరంలో జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, పలువురు నాయకులతో కలిసి పూణేలో నివాసముంటున్న తెలుగువారిని కలుసుకుని ఆదివారం మధ్యాహ్నం పూణేలో ఘోరపుడి బజార్ పూణేకంటోన్మెంట్ హాలు నందు వైసీపీ అభ్యర్థులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ పరిచయ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమానికి అభ్యర్థులతోపాటు జిల్లా నాయకులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ముఖ్యనాయకులు వస్తున్నారని పూణేలో ఉంటున్న వైసిపి అభిమానులు, నాయకులు పాల్గొని చెవిరెడ్డి, దద్దాల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేసి ఆశీర్వదించాలని కోరుతూ వైసీపీ శ్రేణులను కలిశారు. జడ్పీటిసి మేకల శ్రీనివాసులుయాదవ్ వెంట నల్లమడుగుల సర్పంచ్ యస్.రాజమ్మ ఆంథోని, నాయకులు ఉన్నారు.





# ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసం శుభ సందర్భంగా వైసీపీ నాయకులు,ప్రముఖ సామాజిక ఉద్యమకారులు నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు. శుక్రవారం మార్కాపురం పట్టణంలోని కరెంట్ ఆఫీస్ వెనుక గల మదీనా మసీద్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులందరినీ కలిసి అభినందనలు తెలిపి, వారితో ఆలింగనం చేసుకొని ఆత్మీయతను పంచుకున్నారు. అనంతరం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ రంజాన్ మాసంను పురస్కరించుకొని ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేస్తూ మానవాళి హితం కోసం రమదాన్ (రంజాన్) మాసమంతా చేసే ఉపవాసాలు, దాన,ధర్మాలు (ఫిత్రా,జకాత్) ప్రశంసనీయమన్నారు. ముందుగా పలువురు ముస్లిం సోదరులు ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాను ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పూణేలో దద్దాల, చెవిరెడ్డి ఆత్మీయ సమావేశం

**- ముత్యాల నారాయణరెడ్డి**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, కనిగిరి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పూణేలోని కనిగిరి ప్రాంత వైసీపీ నాయకులు అభిమానుల ఆత్మీయ సమావేశం జరుగు తున్నట్లు పూణేలో నివాసముంటున్న కనిగిరి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన వైసిపి ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని మండలంలోని అయ్యలూరి వారిపల్లె సర్పంచ్, నియోజకవర్గ వైసిపి నాయకులు ముత్యాల భారతి నారాయణరెడ్డి వైసిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం ఒకప్రకటనలో ఆయన మాట్లాడుతూ వైసీపీ అభ్యర్థులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, దద్దాల నారాయణ యాదవ్ వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులతో కలిసి ఆదివారం మధ్యాహ్నం పూణే నగరంలోని ఘోరపుడి బాలాజీ టెంపుల్ నందు పూజలు చేసి అనంతరం ర్యాలీగా బయలుదేరి సాయంత్రం పూణే కంటోన్మెంట్ హాలు నందు జరుగు ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారని కనిగిరి ప్రాంతానికి చెందిన తెలుగు ప్రజలు, వైసిపి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొని చెవిరెడ్డి భాస్కరరెడ్డి, దద్దాల నారాయణ యాదవ్‌లను ఆశీర్వదించి ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ముత్యాల నారాయణరెడ్డి ఒక ప్రకటనలో వైసిపి శ్రేణులను కోరారు.



# పోలేరమ్మకు ఎంఎం కొండయ్య పూజలు

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య పోలేరమ్మకు ప్రత్యే పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు. మండలంలోని వాడరేవు గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో శనివారం ఎంఎం కొండయ్య ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎంఎం కొండయ్య గోత్రనామాల పేరిట ప్రత్యేక పూజలు చేసి, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులందరూ ఘన విజయం సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ప్రత్యేక పూజలో కరణం వెంకటేష్‌బాబు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: భద్రాచల సీతారాముల వారి తలంబ్రాలకు పసుపు దంచే కార్యక్రమ పూజకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ బాబు దంపతులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. స్థానిక పాపరాజుతోటలో వేంచేసి ఉన్న శ్రీరామ మందిరంలో శనివారం భద్రాచల సీతారాముని తలంబ్రాలు సిద్ధం చేసేందుకు పసుపు దంచే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు దంపతులు ముఖ్య అతిధులుగా హాజరై వేద పండితులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాస రావు, చీమకుర్తి బాలకృష్ణ, చిన్ని లీలాధర్, మేడూరి శివ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ సమావేశంలో ఎంఎం కొండయ్య



చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య గ్రామస్థుల చేత నిర్వహించబడిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. స్థానిక తోటవారిపాలెం గ్రామం భావనారుషిపేట చంద్రమౌళి నగర్‌లో శనివారం గ్రామస్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించగా ఎంఎం కొండయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మద్దులూరి మాలకొండయ్యకు పూలమాలలు వేసి, పుష్ప గుచ్ఛం అందజేసి, దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: చిన్నగంజాం-ఉప్పుగుండూరు మధ్యలోని రాజుబంగారుపాలెం గ్రామ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రైలు ప్రమాధంలో మృతి చెందినట్లు జీఆర్‌పి ఎస్సై శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మృతుని వయస్సు 4-45 సంవత్సరాల మధ్యలో ఉంటుందని, ఎత్తు 5.8 అడుగులు, ఎరుపు రంగు ఛాయ, నలుపు తల వెంట్రుకలు, వీపు మధ్యలో పుట్టు మచ్చ గుర్తులున్నాయన్నారు. ముఖం చిద్రమై గుర్తు పట్టని విధంగా మృతదేహం ఉందని తెలుపు రంగు నిండు చేతుల చెక్కా దానిపై నలుపు నిలువు గీతలు, నీలం రంగు జర్కిన్, నీలం రంగు లోయర్, పాచి రంగు షార్ట్, యాష్ రంగు కట్ డ్రాయర్, చొక్కా జేబులు బీడీల కట్ట ఉందని వివరించారు. మృతుని వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదని, గుర్తు పట్టిన వారు జీఆర్‌పి ఎస్సై 9440627646కు సమాచారం అందజేయాలని సూచించారు.

# ఆత్మీయ సమావేశంలో కరణం వెంకటేష్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు ఆర్యవైశ్య సంఘ సభ్యులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. స్థానిక ఈపూరుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న



శ్రీవాసవీ కన్యకాపర మేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శనివారం ఆర్య వైశ్య సంఘ సభ్యులు ఆత్మీయ సమావేశం నిర్వహించగా కరణం వెంకటేష్‌బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ సభ్యులు కరణం వెంకటేష్‌బాబుకు పుష్ప గుచ్ఛం అందజేసి, పూలమాలలు వేసి, దుశ్శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో దేవస్థాన ప్రెసిడెంట్ కూర్మాల కాశీ విశ్వనాథం, ప్రెసిడెంట్ బాపనపల్లి శ్రీని వాసరావు, సెక్రటరీ కూర్మాల శ్రీనివాసరావు, ట్రెజరర్, కోడూరి శేషగిరిరావు, గెల్లి పున్నారావు, కూర్మాల శంకర్, కర్నేటి పోతురాజు, సాతులూరి రవికుమార్, చేబ్రోలు నాగేశ్వరరావు తదితర ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం బాటిళ్లు పట్టివేత: కేసు నమోదు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కంభంపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి అక్రమ మద్యం బాటిళ్లు విక్రయిస్తున్నట్లు సమాచారం




అందడంతో వెంటనే గ్రామా నికి వెళ్లి ఆవారిశ్రీహరి అనేవ్యక్తి అక్రమంగా విక్రయా నికి నిల్వఉంచిన 10 మద్యం క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్లు యస్ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ సంద ర్భంగా యస్ఐ స్థానికులతో మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయించినా అదేవిధంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేపట్టిన కఠినచర్యలు తీసుకుంటామని ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాలలో ప్రజలు ప్రశాంతంగా ఎటువంటి వివాదాలు ఘర్షణలు రెచ్చగొట్టే చర్యలు చేయరాదని మండలంలో గ్రామాలలో ప్రత్యేకనిఘా ఏర్పాటుచేసి నట్లు అక్రమమద్యం జూదం అసాంఘిక కార్యకలాపాలు చేపడితే వెంటనే బైండోవర్ కేసులు నమోదు చేస్తామని ప్రజలు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ట్రాక్టర్ ఢీ కొని ఒకరు మృతి

**- ఇద్దరికి తీవ్ర గాయాలు**

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ట్రాక్టర్ ఆటో ఢీకొని ఓ మహిళ మృతి చెంది ఇద్దరు తీవ్ర గాయాలు పాలైన సంఘటన శుక్రవారం రాత్రి ఊళ్ళ పాలెం రోడ్‌లో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు బింగినపల్లి పంచాయతీ పెదనబోయిన పాలింకి చెందిన వారు కృష్ణాజిల్లా పెదకంచి ప్రోలులోని తిరుపతమ్మ తిరునాళ్లకు గత రెండు రోజుల క్రితం వెళ్లి తిరిగి వస్తున్నారు.



సింగరాయ కొండ రైల్వే స్టేషన్‌లో రైలు దిగి ఆటోలో పెదన పాలెం కు తిరిగి వెళుతుండగా ఊళ్ళ పాలెం రోడ్ లో బింగినపల్లి నుండి వేగంగా వస్తున్న ట్రాక్టర్ ఆటోను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న కావలి పద్మ (39) అనే మహిళ తీవ్ర గాయాల పాలయింది. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందింది. ఆటోలో ప్రయాణిస్తున్న ప్రహర్ష, పెదరాబోయిన రమాదేవి అనే వారికి తీవ్ర గాయాలు కాగా ఒంగోలులోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఆటోలో ప్రయాణిస్తున్న మరో నలుగురుకు స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పిచ్చుకను రక్షించుకుందాం...

**- చిత్రానికి జాతీయస్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి**

**- నేడు విజయవాడలో చిత్రకారుడు వెంకటేశ్వరరావుకు సన్మానం**

అద్దంకి, మేజర్ న్యూస్: ఇటీవల విజయవాడలో జాతీయస్థాయిలో జరిగిన చిత్రలేఖనం పోటీలలో పంగులూరు మండలం ముప్పవరం గ్రామానికి చెందిన తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు గీసిన చిత్రానికి ప్రథమ బహుమతి లభించింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విజయవాడలో "పిచ్చుకను రక్షించుకుందాం" అనే నినాదంతో జరిగిన చిత్రలేఖనం పోటీలను స్ఫూర్తి క్రియేషన్స్ ఆర్ట్స్ సంస్థ నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, కేరళ ఒరిస్సా, జార?ండ్ రాష్ట్రాల నుంచి 370 చిత్రాలను చిత్రకారులు పోటీలో ఉంచారు. సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులు, కళాకారుడు అను మూడు విభాగాలలో ఈ పోటీలను నిర్వహించగా అందులో కళాకారుడి విభాగంలో కొండ మంజులూరు జిల్లా పరిషత్ పాఠశాల, అద్దంకి శ్రీ చైతన్య పాఠశాలలో డ్రాయింగ్ టీచర్ గా పనిచేస్తున్న తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు చిత్రానికి జాతీయస్థాయిలో ప్రథమ స్థానం లభించింది. ద్వితీయ స్థానంలో ఎన్టీఆర్ కృష్ణా జిల్లాకు చెందిన షేక్ నదియా, తృతీయ స్థానంలో పలనాడు జిల్లా వినుకొండకు చెందిన వజ్రగిరి నిలిచారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈనెల 31వ తేదీ ఆదివారం విజయవాడలో బహుమతి ప్రధానోత్సవం జరగనుంది.



# లక్షల కోట్లు విదేశాలకు తరలించిన ఏ1 చంద్రబాబు

**-అన్ని పార్టీలతోనూ పొత్తు పెట్టుకున్న సిద్ధాంతాలు లేని పార్టీ తేదేపా**

**- నెల్లూరు వైఎస్సార్సీపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి**

కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం అధినేత చంద్రబాబు లక్షల కోట్లు అవినీతికి పాల్పడి విదేశాలకు తరలించాడని, ఇప్పటికే ఆయన మూడు, నాలుగు కేసుల్లో ఏ1గా ఉన్నాడని, మరో నాలుగు, ఐదు కేసులు ఆయనపై నమోదు కాబోతున్నాయని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. కందుకూరులో పార్టీ కార్యకర్తలు, నాయకులతో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ ప్రస్తుత ఎలక్షన్లు పూర్తవ్వగానే చంద్రబాబుపై 10 కేసులు నమోదు కాబోతున్నాయని అన్నారు. చంద్రబాబు దోచుకున్న సొమ్ము కనీసం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టినా ప్రయోజనం ఉండేదని, సొమ్మంతా విదేశాలకు తరలించి అక్కడ పెట్టుబడిపెట్టాడని అన్నారు. మానుగుంట మహీధర్ రెడ్డి ఆశీస్సులతో కందుకూరులో శనివారం ఎన్నికల ప్రచారం



ప్రారంభించామని అన్నారు. 5 దశాబ్దాల రాజకీయ పరంపర కల్గిన మానుగుంట కుటుంబం సహకారంతో ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి, వైకాపా అభ్యర్థి బుర్రా మధుసూధన్‌యాదవ్ ప్రసంగించారు. ఈకార్యక్రమంలో జూపూడి ప్రభాకర్‌రావు, వైకాపా వర్గీయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు

చీరాల, మేజర్ న్యూస్: మా వెసో ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు బీసీ కమీషనర్ మాజి సభ్యులు అవ్వారు ముసలయ్య అన్నారు. స్థానిక అవ్వారు ముసలయ్య నివాస గృహంలో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అవ్వారు ముసలయ్య మాట్లాడుతూ పది మరియు ఇంటర్ పరీక్షలు రాసిన అన్ని వర్గాల పేద విద్యార్థులకు పైసా ఖర్చు లేకుండా ఉచితంగా పాలిసెట్, ఎంసెట్, ఈ-సెట్ ఉచిత శిక్షణా తరగతులను అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నిర్వహిస్తున్నామని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు ప్రాధాన్యత ఇస్తున్నామని, శిక్షణా కాలంలో ఉచిత శిక్షణతో పాటు వసతి, భోజన సౌకర్యం కల్పిస్తాం అని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు వేరు, వేరు సౌకర్యాలు కల్పించబడుతుందని ఆసక్తి కల్గిన నిరుపేద విద్యార్థులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## వైకాపా ఆత్మీయ సమావేశ సభా ప్రాంగణాన్ని పరిశీలించిన చెవిరెడ్డి

పొదిలి ,మేజర్‌న్యూస్ : మండలంలోని మాదాలవారిపాలెం గ్రామ సమీపంలో సోమవారం నిర్వహించే వైకాపా ఆత్మీయ సమ్మేళన సభా ప్రాంగణాన్ని శనివారం ఒంగోలు వైకాపా పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి వచ్చే కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన వారిలో రాష్ట్ర కార్యదర్శులు సాని కొమ్ము శ్రీనివాస్ రెడ్డి, కె.వి. రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, క్లాస్ 1 కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



## జనసేన మండల ఉపాధ్యక్ష పదవికి స్టాలిన్ రాజీనామా

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీకి ఓ కీలక నేత రాజీనామా చేశారు. తన రాజీనామాకు కారణం జిల్లా, సంతనూతలపాడు నియోజకవర్గం స్థాయి నేతలే కారణమని స్పష్టం చేశారు. వివరాల్లో కెళితే నాగులుప్పలపాడు జనసేన పార్టీ మండల కమిటీలో ఆ పార్టీ ఉపాధ్యక్ష పదవికి నిడమనూరు గ్రామానికి చెందిన ఊదరగుడి స్టాలిన్ బాబు రాజీనామా చేస్తున్నట్లు శనివారం ప్రకటనలో తెలిపారు. తన వ్యక్తిగత కారణాల వలన ఆ రాజకీయ పార్టీకి దూరంగా ఉండాలని నిర్ణయించు కున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌కు సమాచారం అందించారు. శనివారం నాగులుప్పలపాడు మండల అధ్యక్షులు భూపతి మురళీ మోహన్‌కు తన రాజీనామా లేఖను అందజేసి, రాజీనామాకు గల కారణాలను తెలిపారు.



## వన్ స్టాప్ కేఫ్ ను ప్రారంభించిన చెవిరెడ్డి

పొదిలి ,మేజర్ న్యూస్ : స్థానిక విశ్వనాథపురం లోని కాలేజీ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వన్ స్టాప్ కేఫ్ ను శనివారం ఒంగోలు వైకాపా పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని వన్ స్టాప్ కేఫ్ నిర్వాహకులు అంజిరెడ్డి పూలమాలవేసి శాలువా కప్పి, ఘనంగా సత్కరించారు. వన్ స్టాప్ కేఫ్ దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కెవి రమణారెడ్డి, వైకాపా జిల్లా



కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళ ఈశ్వర్ రెడ్డి, జిల్లా సేవాదళ్ కార్యదర్శి మందలపు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మీగడ ఈశ్వర్ రెడ్డి, కొనకొనమిట్ల ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, మండల కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా జాకీర్, షేక్ రియాజ్, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి, టెంట్ హౌస్ సుబ్బయ్య, కలశం అంజిరెడ్డి, అన్ని కాళ్ళ రాజారెడ్డి, మాదాలవారిపాలెం సచివాలయ కన్వీనర్ గుంటూరి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లను మత్తు పదార్థాలకు బానిసలుగా చేసి ఓట్లు దండుకోవాలన్నదే జగన్ కుట్ర

**జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా**

పొదిలి ,మేజర్ న్యూస్ : ఓటర్లను మత్తు పదార్థాలకు బానిసలుగా చేసి ఓట్లు దండుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా విమర్శించారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నపూర్ణ ఆంధ్ర ప్రదేశ్ ను



డ్రగ్స్ ఆంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని చెప్పారు. రాష్ట్రంలో అన్ని కాలేజీల్లో డ్రగ్స్ సరఫరా జరుగుతుందని విమర్శించారు. కర్నూలు మెడికల్ కాలేజీ ఒంగోలు రిమ్స్ కాలేజీలో మెడికల్ విద్యార్థులు పట్టపగలే గంజాయి సేవించి వీధి రౌడిల్లా దాడులు చేసుకున్న సంఘటన ఇందుకు నిదర్శనం అన్నారు. టిడిపి హయాంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ లో ఏపీ నెంబర్ వన్ స్థానంలో ఉంటే నేడు గంజాయి అక్రమ రవాణాలో నెంబర్వన్ స్థానానికి జగన్ ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. బ్రెజిల్ నుండి వైజాగ్ పోర్టుకు 50 వేల కోట్లు డ్రగ్స్ సరఫరా చేసి దొరికిపోయారని చెప్పారు. యువత వైసిపి రొచ్చు లో పడకుండా ఓటు ద్వారా తమ భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నారాయణ పాల్గొన్నారు.

## హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీవారు



కొనకనమిట్ల, మేజర్ న్యూస్ :కొనకనమిట్ల మండలం వెలుగొండ క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి శ్రీ లక్ష్మి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి హనుమంత వాహ నంపై వెలుగొండ మాడ వీధులలో ఊరేగారు. గోవింద నామాన్ని జపిస్తూ ఊరే గింపు కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఉభ య దాతలుగా తాడి కుటుంబీ కులు వ్యవహరించారు. తొలుత ఉత్సవ మూర్తుల వద్దహెూమాలు పూజలు నిర్వహించారు. అర్చకులు తిరుమల చార్యులు, పవన్ కుమార్ శర్మ లు మంత్రోచ్ఛరన్నతో పూజలు నిర్వహించారు.ఈవో ఈదులు చెన్నకేశవరెడ్డి, చైర్మన్ ఎస్ తిరుపతి రెడ్డిల పర్యవేక్షణలో హనుమంత వాహనోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది. మధ్యాహ్నం గ్రామోత్సవం నిర్వహించారు.

## చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకలచిన వైకాపా నాయకులు



పొదిలి, మేజర్ న్యూస్ : వైకాపా ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని శనివారం కంబాలపాడు మాజీ సర్పంచ్, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు, మాదాల వారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళ ఈశ్వర్ రెడ్డి, మాదాలవారిపాలెం సచివాలయ కన్వీనర్ గుంటూరి నాగిరెడ్డి, ఆనికాళ్ళ రాజారెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

## పశు సంపదను పెంపొందించుకోవాలి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: పశుసంపదను పెంపొందించుకోవాలని జెడిఏ బేబీ రాణి సూచించారు. పశుపోషకులు వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఈదుమూడి గ్రామంలోని పశు వైద్యశాలలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జెడిఏ బేబీ రాణి మాట్లాడారు. పాడి రైతులు, గొర్రెల కాపరులు వేసవిలో యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. చల్లటి వాతావరణంలో పశువులు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పశువులకు ఎక్కువ మోతాదులో త్రాగునీటిని అందించాలన్నారు. పశువైద్యశాల ఆవరణలో పశువులకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సూచించారు. 40శాతం రాయితీతో మంజూరైన మేతకోసే యంత్రాన్ని లబ్ధిదారునికి జెడిఏ బేబీ రాణి అందజేశారు. 70 శాతం రాయితీతో మంజూరైన గేదెలను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో పశు వైద్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సర్వసభ్య సమావేశం



పొదిలి,మేజర్ న్యూస్ : దివ్యాంగ రక్షక్ ఫౌండేషన్ సర్వసభ సమావేశం శనివారం జరిగింది.సమావేశంలో దర్శి శ్రీ షిరిడి సాయిబాబా ఆశ్రమాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ తో కలిపి కోలాబరేట్ అయ్యే అంశాన్ని సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బత్తిని వెంకట నరసింహా రావు మరియు ఉపాధ్యక్షుడు దేవల్ల ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి తవ్వ బ్రహ్మారెడ్డిలు దర్శి శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమానికి వెళ్లి అక్కడి నిర్వాహకులు మస్తాన్వలి తో మాట్లాడారు. అనంతరం దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తిని వెంకట నరసింహారావు మాట్లాడుతూ ఇకనుండి దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 2022-980 మరియు శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమం రిజిస్ట్రేషన్ నెంబర్ 2015బి84 ఒకటై కలిసి పనిచేస్తుందని చెప్పారు.దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ అభిమానులు వృద్ధాశ్రమానికి కూడా తమ వంతు సహాయం చేయాలని కోరారు. తదుపరి తదుపరి రాజల ఈశ్వర్ రెడ్డి 3000 మరియు తవ్వ అశోక్ రెడ్డి గారు 1000 ఆర్థిక సహాయంతో ఒక నెలకి సరిపడ బియ్యము నూనె కందిపప్పు అధ్యక్షుడు చేతుల మీదుగా ఆశ్రమానికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నరసింహారావు ఉపాధ్యక్షుడు ఆంజనేయులు ప్రధానుకాదర్శి తవ్వ బ్రహ్మారెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నిజం గెలవాలంటే సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉమ్మనపల్లి పంచాయితీలోని ఉసుళ్ళపల్లి ఎస్సీ కాలనీల కనిగిరి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కోసం శంఖారావం-సూపర్ సిక్స్ పథకాలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలోఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ క్యాలెండర్ పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. టిడిపి ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిశ్రీ మాగుంట శ్రీనువాసులురెడ్డికి సైకిల్ గుర్తు మీద ఓటు వేయమనిప్రజలకు వివరించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార దాహంతో మందు డబ్బుకు ప్రలోభపడి ఒక్కసారి తప్పు చేస్తే తిరిగి రాష్ట్రాన్ని కాపాడుకోలేమని ప్రతి ఒక్కరూ గమనించి అభివృద్ధి మరియు అమరావతి కోసం సైకిల్ గుర్తుకు ఓటేయాలని మన ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమం మండల తెలుగుదేశం నాయకులు కస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, మువ్వా రంగసాయి యాదవ్, గాయం రామిరెడ్డి, చావలి చిన్న వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి రాజా రామి రెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, తాతపూడి బుజ్జి,సుమిత్ర తిరుపతిరెడ్డి,సూరిశెట్టి శివ, చలికినీడి రాజేష్, బేతం ఏ స్కేల్, నాగూరి కోటయ్య, జట్టబోయిన వెంకటేశ్వర్లు,బుర్రి చిన్న గురవయ్య,ఎనోష్, షేక్ కాసిం వలి, ప్రభయ్య, వీ.లక్ష్మయ్య, డీలర్ వెంకటేశ్వర్లు, పులిమి హరి, ఉమ్మనపల్లిగ్రామ పార్టీ అధ్యక్షులు వెలనాటి చిన్న కోటయ్య, వెలనాటి బలరాం, కొదముల తిమోతి, కొదమల చిన్న,, కొదమల ఇర్మియ, కోదమల జేమ్స్, కొదమల చిన్న ఏసు, కుమ్మరి తిరపతయ్య, సురగాని నాగేష్, సలికినీడి రాజేష్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఆకుపాటి వెంకట రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి మేరుగు నాగార్జున విస్తృత ఎన్నికల ప్రచారం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మద్దిపాడు గ్రామంలో శనివారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, ఓసి ప్రాంతాల్లో ప్రచారం చేసి ప్రతి మహిళను ఆప్యాయంగా పలకరించారు. నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్సీపి అభిమానులు, మహిళా మణులు ఆయనకు పూలమాలతో విశేష స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మెరుగు నాగార్జున మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని సామాజికవర్గాలకు న్యాయం చేశాడన్నారు. పేదలందర్నీ తన కుటుంబ సభ్యుల భావించి పథకాల రూపంలో సహాయ సహకారాలు అందించాడని చెప్పారు. అమ్మ ఒడి, రైతు భరోసా, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, వైఎస్ఆర్ చేయూత, పేదలకు ఇంటి స్థలాలు, ఇల్లు , గ్రామ సచివాలయ వ్యవస్థ, ప్రతి ఇంటి ముందుకి పరిపాలన సౌలభ్యం, విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించి విశేష సేవలు అందించాలన్నారు. ఇంత గొప్పగా పరిపాలన చేసిన జగనన్నను వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని, అదేవిధంగా నియోజకవర్గంలో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో భాగంగా మద్దిపాడు గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, ఇతర గ్రామాల నాయకులు, వైయస్సార్సీపి అభిమానులు, కార్యకర్తలు, మహిళా మణులు పాల్గొన్నారు.

## కమీషన్లకు కక్కుర్తిపడి వైసీపీ నాయకులు

**– రక్షిత మంచినీటి పథకాన్ని నిలుపుదల చేయించారు...**

**– రాష్ట్ర యువజన కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరి రవి**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః వైసీపీ నాయకులు కమీషన్లకు కక్కుర్తిపడి 30వేల మందికి త్రాగునీరు అందించే చీమకుర్తి మంచినీటి పథకాలను నిలుపుదల చేశారని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి రవి విమర్శించారు.



శనివారం చీమకుర్తి పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్ది వెంకటేశ్వర్లు నాయకత్వంలో నిలిచిపోయిన వాటర్ హెడ్ ట్యాంకును కాంగ్రెస్ బృందం పరిశీలించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర యువజన కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరి రవి మాట్లాడుతూ చీమకుర్తి పట్టణంలోని ప్రజలకు త్రాగునీరు అందించేందుకు 2018లో రక్షిత మంచినీటి పథకాన్ని 68 కోట్ల రూపాయలను ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు మంజూరు చేయటం జరిగిందని, 2018లోభూసేకరణ చేశారని, కాంట్రాక్టును నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అప్పగించారని, పనులు ప్రారంబించి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనులు చురుగ్గా చేస్తున్న సమయంలో వైసీపీ పెద్దలు కాంట్రాక్టర్‌ను బెదిరించి రూ.10 కోట్లు కమిషన్ అడగుగా ఇవ్వక పోటవంతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనులను నిలుపుదల చేశారని, వీటికి కారణం వైసీపీ పెద్దలని, వైఎస్సార్ ప్రభుత్వం బాధ్యత వహించాలని దాసరి డిమాండ్ చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని రాష్ట్ర యువజన కాంగ్రెస ప్రదాన కార్యదిర్శి దాసరి రవి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్ది వెంకటేశ్వర్లు, సంతనూతలపాడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుత్తి రాజు వెంకట్రావు, జానీ తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపాటి లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసిన రజక సాధికార రాష్ట్ర కన్వీనర్ రామకృష్ణ

ముండ్లమూరు మేజర్ న్యూస్: దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిని రజక సాధికార రాష్ట్ర కన్వీనర్



గుర్రపూసల రామకృష్ణ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు వీరి వెంట చాత్తాద శ్రీ వైష్ణవ సాధికార కమిటీ స్టేట్ మెంబర్ టీ.లక్ష్మి నారాయణ బాబు,టీడీపీ రజక సాధికార కమిటీ దర్శి నియోజవర్గ కన్వీనర్ పూరిమెట్ల యల్లయ్య ఉన్నారు.

## వెంకటాచారికి టిడిపి నాయకులు ఘన నివాళి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని లక్కావరం గ్రామంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లె వాడ వెంకటాచారి (60) అనారోగ్య కారణంతో చని పోవడం జరిగింది. ఆయన పార్థివ దేహానికి గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, హనుమారెడ్డి ఆదినారాయణ, పేరిరెడ్డి తదితరులు ఘన నివాళి అర్పించారు. ఆయన పార్టీకి చేసిన సేవలు కొనియాడారు.



## ఆశీర్వదించండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా

**- మార్కాపురం వైకాపా సమన్వయకర్త అన్నా రాంబాబు**



కొనకనమిట్ల, మేజర్ న్యూస్ ఫరానున్న ఎన్నికల్లో తనను ఆదరించి ఆశీర్వదిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు అన్నారు . శనివారం మండలంలోని కాట్రగుంట, ఎస్సీ కాలనీ, ఓబుల రెడ్డి పల్లి,నర్సాయిపల్లెలో ఆత్మీయ సమావేశంలో పాల్గొని, ప్రసంగించారు.

# డిజే గెలుపు ఒంగోలు చరిత్రలో నిలిచిపోవాలి

**ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేస్తాం**

**అత్యధిక మెజార్టీనే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తాం**

**దామచర్ల సమక్షంలో గద్దగుంట వైసిపి ముఖ్య నేతలు టిడిపి తీర్థం**

**సుమారు 150 మందికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం**







ఒంగోలు, మేజర్‌న్యూస్: డిజే గెలుపు ఒంగోలు చరిత్రలో నిలిచిపోవాలని టిడిపి ముఖ్య నేతలు పిలుపునిచ్చారు. సైకో పాలన నచ్చక వైసిపి క్యాడర్ టిడిపిలోకి క్యూ కడుతున్నారు. నగరంలోని 32వ డివిజన్ పరిధిలోని గద్దలగుంటకు చెందిన వైసీపీ నాయకులు దండే భాస్కర్, అడుసుమల్లి శ్రీనివాసరావు, కోట మల్లిఖార్జునరావు, మంచికలపాటి సాయి, కొప్పోలు శ్రీమన్నారాయణ లు టిడిపిలోకి చేరారు. శనివారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు, అనుచరులు సుమారుగా 150 మందికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. టిడిపి గెలుపుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. డిజే గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఒంగోలు చరిత్రలో నిలిచేలా అత్యధిక మెజార్టీతో దామచర్ల జనార్ధన్‌ను గెలిపించుకుంటామని టిడిపిలోకి వచ్చిన నేతలు ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు అధ్యక్షులు అరిగా శంకర్, కొఠారి నాగేశ్వరావు, గార్లపాటి శ్రీనివాస రావు, తోటకూర రంగారావు, నాగిశెట్టి బ్రహ్మయ్య, బండారు మదన్, గాజుల శ్రీను, చలంశెట్టి అశోక్, కోట రాంబాబు, పసుపులేటి సునీతా, డివిజన్ నాయకులు, టిడిపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాపట్ల తెదేపా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు హెలిప్యాడ్ ఏర్పాట్లు పరిశీలన



బాపట్ల టౌన్ మేజర్ న్యూస్ : బాపట్ల టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఆద్వర్యంలో బాపట్ల పట్టణంలో జరగనున్న ప్రజాగళం బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో హెలీ ప్యాడ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు తాత జయప్రకాశ్ నారాయణ,గోలపల శ్రీనివాసరావు, రావిపూడి నాగమల్లేశ్వరరావు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## యర్రగొండపాలెంలో గెలుపు మాదే

**మాగుంట రాకతో టీడీపీ క్యాడర్లో పెరిగిన జోష్**

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఐదు సంవత్సరాలు పరిపాలించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపించుటలో విఫలమైంది. వైసీపీ పార్టీ పై ప్రజలు విసిగిపోయరు. రాష్ట్రములో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.ఒంగోలు తెలుగు దేశం ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరిన తరువాత మొట్ట మొదటి సారిగా యర్రగొండపాలెంలో పర్యటించారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో శనివారం ఎర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆత్మీయ పరిచయ కార్యక్రమం నిర్వహించారు.యర్రగొండపాలెం పర్యటనలో భాగంగా తెలుగుదేశం పార్టీలో ఒక్కసారిగా జోరు ఆత్మీయ సమావేశానికి కూటమిలో భాగంగా టిడిపి జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్య కర్తలు పెద్ద సంఖ్యలో వచ్చారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేది మన ప్రభుత్వం చంద్రన్న ప్రభుత్వమని కార్యకర్తలను జోస్ నింపారు. మొట్టమొదటి సారిగా ఎర్రగొండపాలెం గడ్డపై జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జెండా ఎగరబోతుందని ఆయన అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి పదంలో నడవాలి అన్న వారికి సంక్షేమ పథకాలు సరైన రీతిలో అందించాలి అన్న ఒక్క తెలుగుదేశం ప్రభుత్వం తోనే సాధ్యమని దానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఇట్టి అభివృద్ధి పథకాలకు సాధ్యమని సూపర్ సిక్స్ చేరాలంటే అది చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ఆయన తెలియజేశారు. ఈ ప్రాంతం అభివృద్ధి పనులు జరగాలన్న ఎస్సి,ఎస్టీ,బిసి, మైనార్టీల వర్గాలకు న్యాయం చేయాలంటే ఈ ప్రాంత రైతులకు ఆయువు పట్టు అయిన వెలుగొండ ప్రాజక్ట్ పూర్తి కావాలంటే మార్కాపురం జిల్లా కావాలన్న తెలుగుదేశం పార్టీని నారా చంద్రబాబును ముఖ్యమంత్రి గెలిపించుకో వాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.త్వరలో మరో 40 రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో గ్రామ స్థాయి నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా కష్టపడి పని చేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు.పార్టీ అధికారం లోకి వస్తుందని ప్రతి ఒక్కరికి మంచి జరుగు తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ సందర్భంలో త్రిపురాంతకం మండలం మిరి యంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వ ర్యంలో 35 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీ కుటుం బంలోకి ఆహ్వానించారు ఒంగోలు తెలుగుదేశంపార్టీ పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి. ప్రతి ఒక్కరు ఎంపీ అభ్యర్థిగా తమకు ఎమ్మెల్యే అభ్యర్థిగా గూడూరి ఏరిక్షన్ బాబుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**ఏప్రిల్ 1 నుండి 8 వరకు మూల్యాంకనం – జిల్లా పరీక్షల పరిశీలకులు ప్రసన్నకుమార్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా పరీక్షల పరిశీలకులు ప్రసన్నకుమార్ తెలిపారు. శనివారం సమగ్ర శిక్ష కార్యాలయంలో పరీక్షల విభాగపు సహాయ కమిషనర్ కే.శివకుమార్ అధ్యక్షతన నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ముఖ్య అతిది : గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరీక్షల పరిశీలకులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ పరీక్షల్లో 170 కేంద్రాలలో సగటున రోజుకు 105 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశామన్నారు. ఓపెన్ పరీక్షలకు 9, రెగ్యులర్ పరీక్షలకు 9, డీఈవో, స్పెషల్ ఆఫీసర్ తో పాటు 20 స్క్వాడ్ లను నిర్వహించి పరీక్షల నిర్వహణ పరిశీలించడం జరిగిందన్నారు. రెగ్యులర్ పరీక్షలతోపాటు ఓపెన్ పరీక్షలు కూడా పకడ్బందీగా నిర్వహించామన్నారు. జిల్లాలో ఎలాంటి మాస్ కాపీ జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని సిబ్బందికి కూడా పలు సూచనలు ఇచ్చామన్నారు. కఠిన తరంగా నాణ్యత ప్రమాణాలతో కూడిన పరీక్షలను నిర్వహించడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఏప్రిల్ 1 వ తేదీ నుండి 8వ తేదీ వరకు 25 జిల్లాల నుండి వచ్చిన జవాబు పత్రాల మూల్యాంకనం ఒంగోలు డిఆర్ఆర్ఎం మున్సిపల్ హైస్కూల్లో జరుగుతుందన్నారు. దాదాపు రెండు లక్షల పదివేల పైచిలుకు జవాబు పత్రాలు వచ్చాయన్నారు. మూల్యాంకనం ఉదయం 8.30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందని, ఉపాధ్యాయులకు భోజనం క్యాంపస్ లోపల క్యాంటీన్ ద్వారా సౌకర్యం కల్పించామన్నారు. ఒకసారి క్యాంపస్ లోనికి వచ్చిన టీచర్లు బయటకు వెళ్ళరాదు అన్నారు. క్యాంపస్ లో నో సెల్ఫోన్ జోన్ ఉండే విధంగా చర్యలు తీసుకున్నా మన్నారు. మూల్యాంకనానికి సీఈలు 100, ఏఈలు 690 ,స్పెషల్ అసిస్టెంట్లు 200 మంది మొత్తం 980మంది సిబ్బందికి ఆర్డర్లు పంపడం జరిగిందన్నారు. ఒక గ్రూపులో సీఈ, 6 ఎ ఈ లు,ఇద్దరు స్పెషల్ అసిస్టెంట్లు ఉంటారు. ప్రతి ఒక్కరూ ఐడి కార్డు ధరించి మూల్యాంక నానికి రావాలని, వారి బంధువులను స్పాట్ వద్దకు రానివ్వ కూడదు అన్నారు. ఆర్డర్ వచ్చిన వారిని హెచ్ఎంలు, ఎంఈఓలు, డిప్యూటీ డిఈవోలు వెంటనే రిలీవ్ చేయాలని,సమస్యలు ఏమైనా ఉంటే డిఇఓ దృష్టికి వాళ్ళు తీసుకెళ్తారని ఆయన అన్నారు. అసిస్టెంట్ ఎగ్జామినర్లు మూల్యాం కనాన్ని సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. తెలుగు కు 5, హిందీ కి 5, ఆంగ్లంకు 14, గణితంకు 13, ఫిజికల్ సైన్స్ 13, బయాలజికల్ సైన్స్ 6 సాంఘిక శాస్త్రానికి8 సంవత్సరాలు సర్వీస్ పైన ఉన్న వారిని మాత్రమే అనుమతిచ్చామన్నారు. ఈ వారం రోజులపాటు డి ఆర్ ఆర్ ఎం మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులను సంతపేట స్కూలుకు వెళ్లే విధంగా అవకాశం కల్పించామన్నారు.

ఈ కార్యక్రమంలో పరీక్షల విభాగపు సహాయ కమిషనర్ కె.శివకుమార్, సూపరిండెంట్, పరీక్ష కార్యాలయ సిబ్బంది హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.